ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674

శుక్రవారం 6 మార్చి 2026 | సంపుటి: 27 సంచిక: 301
Friday 6 march 2026 | Vol.No 27 Issue No .301
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

- చివరి రోజు కావడంతో ఇద్దరూ నామినేషన్ల దాఖలు
- సిఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం



హైదరాబాద్,మార్చి5 : తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల మిగతా 2లో..

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం



హైదరాబాద్,మార్చి5 : తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, మిగతా 2లో..

## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

- హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం
- అవకతవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి
- తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్,మార్చి5 : కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో..

## రాజ్యసభకు నితీశ్ నామినేషన్

- హాజరైన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా



మిగతా 2లో..

## ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

- కాంగ్రెస్ నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ పోటీ
- పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయించిన ఇండిపెండెంట్



హైదరాబాద్,మార్చి5 : రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల మిగతా 2లో..

## ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు మోడీ ఫోన్

- యుద్ధంపై దౌత్యానికి పిలుపు



న్యూఢిల్లీ,మార్చి5 :మధ్యప్రాచ్యం సంక్షోభం వేళ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేశారు. యుద్ధం విషయంలో దౌత్యానికి మోడీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో మోడీ మిగతా 2లో..

## తగ్గేదే లేదంటున్న ఇరాన్

- ఇజ్రాయిల్, అమెరికాలకు దీటుగా జవాబు
- మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్
- చైనా సహకారంతోనే అంటూ..అంతర్జాతీయ కథనాలు

టెహ్రాన్,మార్చి5 : ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని మిగతా 2లో..



## 2027 కల్లా నాంపల్లి స్టేషన్ ఆధునీకరణ

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మార్చి5 :హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో మిగతా 2లో..

## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- మురుగు శుద్ధి కేంద్రాలపై అశ్రద్ధ
- కాంగ్రెస్‌ది విధ్వంస పాలన
- నాగోల్ సమీపంలో మూసీని పరిశీలించిన కెటిఆర్ బృందం



హైదరాబాద్,మార్చి5 : మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని మిగతా 2లో..

## లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

- తిరుమలకు కాలినడకన చేరుకున్న కవిత
- త్వరలోనే రాజకీయ పార్టీ ఏర్పాటు
- తెలంగాణ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళతామని ప్రకటన



తిరుపతి,మార్చి5 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే మిగతా 2లో..

## స్థానిక సంస్థల స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం


- జిల్లాల ప్రాతిపదికనే జడ్పీ ఎన్నికల నిర్వహణ
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి



అమరావతి,మార్చి5 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీ ఎన్నికలను విభజించిన జిల్లాల ప్రాతిపదికన నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు .. ఇందుకు అనుగుణంగా కసరత్తు జరుగుతోందని.. పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీల పునర్విభజనపైనా న్యాయపరమైన అడ్డంకులు ఏవీ లేవని చెప్పారు. 'స్థానిక సంస్థల స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అసెంబ్లీ లో స్పష్టం చేశారు పవన్. అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను బలోపేతం చేసే చర్యలను తీసుకున్నాం అన్నారు.. అలాగే రహదారుల విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం చెట్లను తొలగించేటప్పుడు అక్కడ ఎలాంటి ప్రత్యామ్నాయం తీసుకురావాలనే దానిపై పరిశీలన జరుపుతున్నాం అన్నారు.. పర్యావరణ ప్రేమికుడిగా ఈ విషయంలో అన్ని వైపులా ఆలోచించి పచ్చదనాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు.. కేవలం చర్యలు తీసుకోవడమే కాదు.. భవిష్యత్తులోనూ చెట్లను, వృక్షాలను సంరక్షించేలా బలమైన చట్టం తీసుకొచ్చేందుకు మిగతా 2లో..

## దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

- రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు
- 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు
- ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం
- కుటుంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం
- పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి
- అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు



అమరావతి,మార్చి5 : జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి మిగతా 2లో..

## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియోగాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్‌ను సాక్షిగా పిలిచి దోషిగా ఆరోపణలు చేయడం సరికాదంటూ న్యాయవాది తన వాదనలు వినిపించారు. తప్పుడు విధానంలో కమిషన్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్థల మార్పిడి, ప్రాజెక్ట్ ఖర్చు అంచనాతోపాటు నిర్మాణ సంస్థలకు ఇవ్వడంలో ఎవరు లబ్ధి పొందలేదన్నారు. ఈ కాళేశ్వరం కమిషన్ నివేదిక చెల్లదని.. దీనిపై స్టే ఇవ్వాలని హైకోర్టును పిటిషనర్ న్యాయవాది కోరారు. ఈ వాదనలు విన్న హైకోర్టు.. తదుపరి విచారణ మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

## రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

అధికారి ఉపేందర్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాలు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. పస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దానిపై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే ప్రాధాన్యం ఇచ్చింది. ఒకవేళ బీఆర్ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. ఎంఐఎంపై ఆధారపడాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.

# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు తన సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేయించుకున్నారు.

## రాజ్యసభకు నితీశ్ నామినేషన్

పాట్నా,మార్చి5 : బీహార్ సీఎం నితీశ్ కుమార్ గురువారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి ఖ్యాతి సింగ్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ నామినేషన్ పేపర్లను అందజేశారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసినట్లు నితీశ్ తన ఎక్స్‌లో వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం అమిత్ షా పాట్నాకు వచ్చారు. ఆయనకు సిఎం నితీశ్ స్వాగతం పలికారు. బీహార్‌కు అత్యధిక కాలం సీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తిగా నితీశ్ రికార్డు క్రియేట్ చేశారు. అయితే రాజ్యసభలో సభ్యుడు కావాలన్న కాంక్ష ఉన్నట్లు ఆయన తెలిపారు. నితిశ్ తన అభిప్రాయాన్ని ఎక్స్‌లో వ్యక్తం చేశారు. బీహార్ రాజకీయాల్లో పెను మార్పులు జరగనున్నట్లు ఆయన చెప్పారు. నితీశ్ తప్పుకోవడంతో.. బీహార్‌కు బీజేపీ అభ్యర్థి సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక నితీశ్ కుమారుడు నిషాంత్.. డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. రెండు దశాబ్దాల పాటు తనపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచారని, దీని ఆధారంగానే బీహార్‌కు సేవ చేశానని, మీ నమ్మకం, మద్దతుతోనే బీహార్‌ను కొత్త అభివృద్ధి కోణం వైపు తీసుకెళ్లినట్లు చెప్పారు. తనపై నమ్మకాన్ని ఉంచి సపోర్టు ఇచ్చినందుకు గతంలో అనేక సార్లు కృతజ్ఞులు చెప్పినట్లు నితీశ్ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుంచి.. బీహార్ అసెంబ్లీ, మండలితో పాటు.. పార్లమెంట్ ఉభయసభల్లోనూ సభ్యుడిని కావాలన్న కాంక్ష ఉండేదని చెప్పారు. ఆ కోరికతోనే రాజ్యసభ సభ్యుడిని అయ్యే సందర్భం వచ్చిందన్నారు. భవిష్యత్తులో మీతో ఇదే రకమైన రిలేషన్ కొనసాగుతుందన్నారు. కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. బీహార్ సీఎం పోస్టు రేసులో నిత్యానంద్ రాయ్‌తో సమ్రాట్ చౌదరీ ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది.

## 2027 కల్లా నాంపల్లి స్టేషన్ ఆధునీకరణ

ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని వెల్లడించారు. నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. తొలి దశలో రూ.327 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఆధునీకరణ పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. అలాగే చర్లపల్లిని అత్యాధునకంగా తయారు చేశామని అన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు సాగుతున్నాయని అన్నారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు మోడీ ఫోన్

పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హతమయ్యాడు. అనంతరం ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్, అమెరికా మద్దతు గల గల్ఫ్ దేశాలపై విరుచుకుపడింది. గల్ఫ్ దేశాల్లో భారీగా ఆస్తులు ధ్వంసమయ్యాయి. దీంతో గల్ఫ్ దేశాధినేతలకు మోడీ ఫోన్ చేసి ఖండించారు. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు ఫోన్ చేసి యుద్ధం ముగింపునకు దౌత్యం నిర్వహించాలని కోరారు. 'ఈ రోజు నా స్నేహితుడు అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో మాట్లాడాను. పశ్చిమాసియా పరిస్థితి, చర్చలు, దౌత్యానికి సంబంధించి మా ఉమ్మడి ఆందోళనలను చర్చించాం. శాంతి, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి మేము దగ్గరగా పాల్గొనడం, ప్రయత్నాలను సమన్వయం చేయడం కొనసాగిస్తాం.' అని రాసుకొచ్చారు. పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఈ సంభాషణ జరిగిందని.. ప్రపంచ నాయకులు సంయమనం, దౌత్యపరమైన చర్చలకు మోడీ పిలుపునిచ్చారు. గత నెల 28న ఇరాన్ అధ్యక్ష భవనంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేశాయి. దీంతో ఖమేనీ సహా కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు చనిపోయారు. అనంతరం ఇరాన్ కూడా ప్రతీకారంగా దాడులకు దిగింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జిలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

## లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# తగ్గేదే లేదంటున్న ఇరాన్


నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్-చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979-1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి.

## స్థానిక సంస్థల స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం

ఆలోచిస్తున్నాం అన్నారు.. ఇది కఠినంగా అమలు చేస్తేనే పచ్చదనానికి భరోసా దొరుకుతుందన్నారు పవన్ కల్యాణ్. నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్నారు తప్పితే.. వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం లేదన్నారు పవన్? సభ్యులు నా దృష్టికి తీసుకొచ్చారు. పచ్చదనం సంరక్షణకు సభ్యుల నిశిత దృష్టిని అభినందిస్తున్నాను. అదే విధంగా ఇక మీదట అటవీ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసేవాటికి, నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్ వేసే పక్రియ అమలు చేయాలని భావిస్తున్నాం అన్నారు పవన్? నర్సరీల దగ్గర నుంచే దీనికి ప్రత్యేక వ్యవస్థను అమలు చేసేలా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తాం. అన్నారు.. బెంగళూరు నర్సరీల్లో అమలు చేస్తున్న అత్యాధునిక విధానాలను పరిశీలిస్తున్నాం.అన్నారు పవన్.. మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణకు తగిన ప్రాధాన్యం ఇస్తాం అన్నారు.

# నగరాలు,పట్టణాల్లో వసతుల కల్పన

- పెరుగనున్న జానాభాకు అనుగుణంగా సౌకర్యాలు
- తాగునీరు, గృహవసతిపై ప్రత్యేక దృష్టి
- అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి,మార్చి5 : ఏపీలోని నగరాలు, పట్టణాల్లో జనాభా ప్రస్తుతం 36 శాతం ఉండగా, 2047 నాటికి 60 శాతానికి చేరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. దీనికి తగినట్లుగా సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించామని చెప్పారు. గురువారం ఏపీ శాసనసభలో పురపాలకశాఖ బడ్జెట్ రూ.14,538కోట్ల బ్జడెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెత్త సేకరణ, నిర్వహణ, నీటి పునర్వినియోగం, ప్రతి ఒక్కరికీ ఇళ్లు, రోడ్లు, ఆసుపత్రులు, శ్మశానాలు వంటి అంశాలపై దృష్టి సారించామని మంత్రి వివరించారు. ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో 2100 ఎంఎల్‌డీ తాగునీరు సరఫరా చేస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా డంపింగ్ యార్డుల్లోని చెత్తను పూర్తిగా క్లియర్ చేస్తున్నామని.. జూన్ నాటికి అన్ని డంపింగ్ యార్డులు శుభ్రంగా తయారవుతాయని వెల్లడించారు. గతంలో 5 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని 2.65 లక్షలకు కుదించి, రంగులు మార్చిందన్నారు. ఇళ్లు కట్టకుండానే బిల్లులు చేసిందని విమర్శించారు. దీంతో లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం రూ.4,451 కోట్లు హడ్కో రుణం మంజూరైందని.. ఉగాది నాటికి లక్ష టిడ్కో ఇళ్లు సిద్ధం చేస్తామని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీలకు పన్నుల రూపంలో వచ్చిన రూ. 3,500 కోట్లను వైసీపీ దారి మళ్లించిందని మంత్రి ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పన్ను డబ్బులను సంబంధిత మున్సిపాలిటీల్లోనే ఖర్చు చేసుకునేందుకు అనుమతించామని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. ఆపై మున్సిపల్ బడ్జెట్ గ్రాంట్లను శాసనసభ ఆమోదించింది. పరిశుభ్రమైన వాతావరణంలో 205 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. వీటి ద్వారా 3.07 కోట్ల మంది అల్పాహారం, 3.64 కోట్ల మంది భోజనం, 1.59 కోట్ల మంది రాత్రి భోజనం తీసుకున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మరో 75 క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నగరాలు, పట్టణాల్లో భవన నిర్మాణ అనుమతులను సులభతరం చేశామన్నారు. వివిధ శాఖల ఎన్‌ఓసీలను సింగిల్ విండో విధానంలో మంజూరు చేస్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందని.. తణుకులో రూ. 691 కోట్లు, తిరుపతిలో రూ.147 కోట్లు కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. విజిలెన్స్ విచారణ తర్వాత సమస్య పరిష్కారమవుతుందని మంత్రి తెలిపారు. ఌజధాని అమరావతిని వైసీపీ మూడుముక్కలాటతో నాశనం చేసిందని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టర్ల పాత బిల్లులు క్లియర్ చేశామని, మళ్లీ కొత్త టెండర్లు పిలిచి పనులు అప్పగించామని తెలిపారు. వర్షాలు ముగిసిన తర్వాత పనులు వేగంగా జరుగుతున్నాయని.. రాబోయే మూడేళ్లలో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలు ఈ నెలలో పూర్తవుతాయని అన్నారు. మిగతా అధికారుల భవనాలు రెండు నెలల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు.

## పత్రికా ప్రకటన

**నర్సాపూర్ చౌరస్తా వద్ద తేది 01 మార్చి 2026 రోజు డాక్యుమెంట్లు పోయినవి, ఎవరికైనా లభిస్తే మా ఫోన్ నెంబర్ కు సంప్రదించి తెలుపగలరు.**

శ్రీరాం శ్రీనివాస్,
తండ్రి పేరు : వేంకటేశం
వృత్తి: వ్యాపారం
ఇంటి నెంబర్: 15-80/A,
హనుమాన్ నగర్,
సిద్దిపేట జిల్లా,
పిన్ కోడ్: 502103,
సర్వే నెంబర్: 22 పొన్నాల శివారు,
డాకమెంట్ నెంబర్ : 2501/2013, 948/2013,
ఫోన్ నెంబర్ : 9866859660.

# సంపాదకీయం

## ప్రజలను మంచే ..మూసీ అభివృద్ధి తగదు !

అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ దానికి పాలకుల దూరదర్శష్టి, చిత్తశుద్ది లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ది చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ది వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ది చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ది పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ది మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగాల్సిందే. వరద నియంత్రణ చేయాల్సిందే. పర్యాటకాభివృద్ది కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ది కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ది పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్దిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి

# ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమం విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులతో సమీక్ష

.కరీంనగర్.05.విజన్ ఆంధ్ర కరీంనగర్ కలెక్టరేట్..ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జిల్లాలో చేపట్టనున్న "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు..రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు దశల్లో 99 రోజులపాటు "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సంసిద్ధం కావాలన్నారు.శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.ఈ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న లబ్ధి, వివిధ పథకాల గురించి వివరించాలని తెలిపారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు




చేసే ప్రత్యేక కార్యాచరణను పరిశీలించి పలు సూచనలు చేశారు.శాఖల వారీగా 10 రకాల అంశాలతో 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రణాళిక శాఖ నోడల్ గా వ్యవహరిస్తుందని తెలిపారు.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్-అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత- మత్తు పదార్థాల నిర్మూలన, రైతు సంక్షేమం- వ్యవసాయం, విద్య, యువత- క్రీడలు, మహిళలు పర్యావరణం అంశాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు..ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అడవుల్లో కెమెరా ట్రాప్‌లకు చిక్కిన చిరుతపులి, ఎలుగుబంటి సంచారం

## జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్

ఖమ్మం బ్యూరో మార్చ్ 5 (విజన్ ఆంధ్ర)ఖమ్మం జిల్లాలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అటవీ శాఖ ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్‌లలో ఇటీవల చిరుతపులి, మరియు ఎలుగుబంటి సంచారానికి సంబంధించిన దృశ్యాలు నమోదయ్యాయి. ఈ పరిణామం జిల్లాలోని అటవీ పర్యావరణ వ్యవస్థలో వన్యప్రాణుల ఆరోగ్యకరమైన జీవనానికి నిదర్శనంగా నిలుస్తోందివన్యప్రాణుల జనాభాను శాస్త్రీయంగా పర్యవేక్షించడానికి మరియు జీవవైవిధ్య నమూనాలను అర్థం చేసుకోవడానికి అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తోంది. ఖమ్మం జిల్లా పరిధిలోని అడవుల్లో మెరుగైన ఆవాస పరిస్థితులు మరియు పర్యావరణ సమతుల్యత వల్లే ఈ వన్యప్రాణుల ఉనికి సాధ్యమైందని అధికారులు తెలిపారుగడిచిన ఏడాది కాలంగా ఖమ్మం జిల్లాలో వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖ పలు కీలక చర్యలు చేపట్టింది:వేసవి కాలంలో వన్యప్రాణుల దాహం తీర్చడానికి అటవీ ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతిలో నీటి కుంటల నిర్వహణసమస్యాత్మక అటవీ ప్రాంతాలలో 360-డిగ్రీల నిఘా కెమెరాల ఏర్పాటు. అడవుల్లో వేటను అరికట్టడానికి ముమ్మర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంఅడవుల పర్యవేక్షణ మరియు వన్యప్రాణుల కదలికలను గమనించడానికి సరికొత్త డ్రోన్ టెక్నాలజీని వినియోగించడం.పులిగుండల ఎకో-టూరిజం ప్రకృతిపై అవగాహన పెంచడం మరియు స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా పులిగుండల ఎకో-టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేయడంఅటవీ అంచున



ఉన్న గ్రామాల ప్రజలు రాత్రి సమయాల్లో అడవిలోకి వెళ్లకూడదని, వన్యప్రాణుల ఆవాసాలకు ఇబ్బంది కలిగించవద్దని అటవీ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. నివాస ప్రాంతాల సమీపంలో వన్యప్రాణుల సంచారం కనిపిస్తే వెంటనే సమీప అటవీ అధికారులకు సమాచారం అందించాలని కోరడమైనది.ఖమ్మం జిల్లా అటవీ సంపదను మరియు వన్యప్రాణులను కాపాడటంలో స్థానిక ప్రజలు తమ సహకారాన్ని కొనసాగించాలని శాఖ కోరుతోంది.

# తమ్మినేనిపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

## పోతినేని సుదర్శన్ రావు



ఖమ్మం, , మార్చి 5( విజన్ ఆంధ్ర)సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం పై జరుగుతున్న దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు, ప్రజలు నమ్మవద్దని సీపీఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు విజ్ఞప్తి చేశారు.గత మూడు రోజులుగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మరియు కొన్ని యూట్యూబ్ ఛానళ్లలో తమ్మినేని వీరభద్రంపై తీవ్రమైన తప్పుడు కథనాలు ప్రచారం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పార్టీ తరఫున ఎలాంటి చర్చా, చర్యా జరగలేదని స్పష్టం చేశారు.తమ్మినేని వీరభద్రం పార్టీ ఆఫీసు నిర్మాణం, ఛానల్ ప్రారంభం వంటి అంశాలపై చేస్తున్న ఆరోపణలు అసత్యమని తెలిపారు. ఆయనపై సస్పెన్షన్, బహిష్కరణ వంటి చర్యలు తీసుకున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు.పార్టీ కార్యాలయం హైటెక్ కార్యాలయం కాదని, అక్కడ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు వసతి సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. "బోడెపూడి విజ్ఞాన కేంద్రం" పేరుతో పేదలకు వైద్య సౌకర్యాలు అందిస్తూ ప్రతి నెలా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అలాగే మహిళలకు టైలరింగ్ శిక్షణ వంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.కొంతమంది ఉద్దేశపూర్వకంగా పార్టీకి నష్టం కలిగించే విధంగా ఈ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా కొన్ని యూట్యూబ్ ఛానళ్లు పోటీపడి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ రకమైన గోబెల్స్ ప్రచారాలను పార్టీ శ్రేణులు, ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, గిరిజనులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పార్టీ సీపీఎం అని, అలాంటి పార్టీపై దుష్ప్రచారం చేయడం దురుద్దేశపూర్వకమని పేర్కొన్నారు. ముఖ్యంగా తమ్మినేని వీరభద్రంపై పార్టీలో ఎలాంటి వ్యతిరేకపు చర్చా, చర్యా జరగలేదని స్పష్టం చేస్తూ, తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నట్లు పోతినేని సుదర్శన్ రావు తెలిపారు.

# వెలుగుమట్ల భూదాన భూములపై సమగ్ర దర్యాప్తు చేయాలి

## మంత్రులు అధికాయిలు బాధ్యత వహించాలి

## వెలుగుమట్ల మాత్రమే కాదు ఉమ్మడి జిల్లాలో మొత్తం భూదాన భూముల వివరాల పై శ్వేత పత్రం ప్రకటించాలి

## బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు డిమాండ్



ఖమ్మం , మార్చి 5 (విజన్ ఆంధ్ర)రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన వెలుగుమట్ల భూదాన భూములలో తెల్లవారుజామున సుమారు నాలుగు వేలమంది పోలీసులను మోహరించి తీవ్రవాదులను ముట్టడించినట్టు అమాయక పేదలను ముట్టడించి వారి ఇండ్లను ధ్వంసం చేసి , పేదలను తరిమి వేసిన కుతంత్రంలో జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులే కాకుండా జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని అదేస్థలం లో తిరిగి వారికి శాశ్వత గృహనిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేవలం వెలుగుమట్ల భూదాన భూముల విషయమే కాకుండా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గల మొత్తం భూదాన భూముల వివరాలను శ్వేత పత్రంలో ప్రకటించి , నిజాలను వెల్లడించాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రముఖ సర్జన్ డాక్టర్ శీలం పాపారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వెలుగులో వచ్చిన అనేక అంశాలను పరిశీలిస్తే ఎక్కడ కూడా మొత్తం నిజాలు బయటకు రాలేదని తెలిపారు. వెలుగుమట్ల భూదాన భూములు 62.6 ఎకరాల విస్తీర్ణం లో ఉన్నాయని , మంత్రులు అధికారులు కేవలం 31 ఎకరాలకు సంబంధించిన విషయాలు మాట్లాడుతున్నారని మిగతా ఎకరాల విషయం ప్రస్తావించడం లేదని దీని వెనుక కారణాలు ఏమిటని ప్రశ్నించారు. ఈ భూదాన భూములు పేదలకు మాత్రమే ధారాధాత్తం చేయాలని , ప్రభుత్వం తన అవసరాలకు ఏమాత్రం వాడుకోకూడదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని గొంతు చించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వయంగా భూదాన భూములనుండి పేదలను బలవంతంగా ఖాళీ చేయడం అమానుషం , అవమానియం అని డాక్టర్ శీలం పాపారావు మండిపడ్డారు. అదేవిధంగా అనేక పార్టీలు , పేదల పార్టీలు అనబడే కమ్యూనిస్టు పార్టీలు కూడా ప్రస్తుతం ఆరోపణలు విమర్శలకు కేంద్రంగా మారడం అంటే .... వారు కూడా ఈ కుట్రలో భాగస్వాములనీ భావించాల్సి వస్తుందని చెప్పారు. నిజంగా బీఆర్ఎస్ పార్టీకి ,ఆ పార్టీ పెద్దలకు పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఈ సమస్యను వారి ప్రభుత్వం ఉన్నప్పుడే పరిష్కరించేవారు అని గుర్తు చేశారు. గతంలో దీ=గా పార్టీ అధికారం లో ఉన్నప్పుడు గోళ్లపాడు ఛానల్,మమతా రోడ్ చీరా స్థలాలలో లో ఉన్న ఎన్నో వందల పేదల ఇండ్లు కూల్చి ఆ స్థలాలను బడా బాబులకు కట్టబెట్టి ఇప్పుడు ఈ విషయంపై మాట్లాడటం,అక్కడ ఇల్లు కట్టి నిర్మించి ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో 58 , 59 జీవోలను అనుసరించి పెద్దలకు వారు ఆక్రమించుకున్న భూములకు క్రమబద్ధీకరించిన టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం ఈ పేదలు ఎందుకు గుర్తు రాలేదని ప్రశ్నించారు. గత బి ఆర్ స్ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వాడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రులుగా చలామణి అవుతున్న ఇద్దరికీ , డిప్యూటీ సీఎం గా ఉన్నవారికి వెలుగుమట్ల భూదాన భూముల గురించి తెలియదా ? పేదలు అక్కడ నివాసముంటున్న విషయము సైతం తెలియదు అంటే ఎవరు నమ్మలేరని అన్నారు. దీనిపై ప్రజా ఆందోళన పెరగక ముందే ఎక్కడైతే తొలగించబడ్డారో పేదలు అక్కడే వారికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని , ఆ ఈ రాష్ట్రప్రభుత్వానికి పేదలపై చిత్తశుద్ధి ఉంటే మిగతా 30 ఎకరాల లో ఉన్న బడా బాబుల ఆక్రమణలు తొలగించి వాటిని పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్, మార్చి 05 :(విజన్ ఆంధ్ర) బోధన్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బోధన్ లోని విజేత జూనియర్ కళాశాల, ఉషోదయ, విద్యా వికాస్ జూనియర్ కాలేజీలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయా లేదా అని గమనించారు. పలు కేంద్రాలలో లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోధన్ పట్టణంలోని అన్ని పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి తనకు వివరాలు తెలియజేయాలని డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ ను ఆదేశించారు గురువారం ఫస్టియర్ గణితం-1బి, జువాలజీ, హిస్టరీ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్ష జరుగగా, ఆయా కేంద్రాలలో పరీక్షలకు గైర్హాజర్ అయిన విద్యార్థుల సంఖ్య గురించి కలెక్టర్ ఆరా తీశారు. విజేత జూనియర్ కళాశాలలో మొత్తం 441 మందికి గాను 12మంది గైర్హాజర్ అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ స్వర్ణలత తెలిపారు. ఉషోదయ కాలేజీలోని సెంటర్ లో 358 మందికి గాను 21 మంది హాజరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ అనిల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అలాగే, విద్యా వికాస్ జూనియర్ కాలేజీ లోని సెంటర్ లో 406 మంది విద్యార్థులకు 398మంది హాజరయ్యారని, 8 మంది గైర్హాజర్ అయినట్లు పరీక్షా కేంద్రం చీఫ్‌సూపరింటెండెంట్ రవీందర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు కూడా సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకుండా, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బాలికలను మహిళా సిబ్బంది తనిఖీ చేసే ప్రక్రియకు సహకారం అందించాలని ఏ ఎన్.ఎం లకు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజాభిప్రాయాలను పాటించడమే ప్రథమ పౌరుడు బాధ్యత

## మాచినేనిపేట సర్పంచ్ లకవత్ రెడ్డీ నాయక్

జూలూరుపాడు మార్చి 6 (విజన్ ఆంధ్ర)జూలూరుపాడు మండల పరిధిలో మాచినేనిపేట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ లాకవతు రెడ్డి నాయక్ ఒక వినూత్నమైన విషయాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారు. నర్సరీ లో ప్రజల అభిప్రాయ సేకరణ మేరకు నర్సరీలో నారు నాటుటకు రేజింగ్ మొక్కలు మరియు కన్వర్షన్ మొక్కలు గురువారం రోజు సర్పంచ్ లాకావత్ రెడ్డి నాయక్ తెప్పించి నాటించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను దృష్టి లో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ బి.జ్యోతి మాజీ ఎం పీ పీ బీ ఆర్ ఎస్ నాయకులు మూడు చిట్టిబాబు ఫీల్డ్ అసిస్టెంట్ మూడు రమేష్ నర్సరీ



కూలీలు పాల్గొన్నారు.

# మల్లు వారి పెళ్లి సందడి లో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ బాస్ తో కలయక

## ఉపముఖ్యమంత్రి కుమారుడు ఆదిత్య విక్రమార్క వివాహ వేడుకల్లో భద్రాద్రి డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న తో కలిసి సందడి చేసిన జూలూరుపాడు మండల కమిటీ

జూలూరుపాడు మార్చి 6 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు మార్చి 5 గురువారం రోజు హైదరాబాదు లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నందిని ల కుమారుడు ఆదిత్య విక్రమార్క సాక్షి ల వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న తో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఆ వేడుకల్లో భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న తో కలిసి సందడి చేయడం ఎంతో సంతృప్తికరంగా ఉంది అని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ సంతోషాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు , జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్ , ఓబీసీ సెల్ జూలూరుపాడు మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు , అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్ , చెంబునీగూడెం సర్పంచ్ తాటి అరుణ్ కుమార్ , అనంతారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉసికల.వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు మలకం వీరభద్రం , తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో మార్చి 06 (విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్‌ను జిల్లా కోర్టు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు



జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ కలెక్టర్ అంకిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




నల్లగొండ ఆర్ సి , మార్చి 05 (విజన్ ఆంధ్ర): జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆల్ఫా జూనియర్ కాలేజ్, వేదాంత జూనియర్ కాలేజ్ లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు, శుభ్రమైన మూత్రశాలలు, ప్రథమ చికిత్సతో కూడిన మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ లేదా మాస్ కాపీయింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్షా హాలులోకి అనుమతించాలని పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. డి ఐ ఈ ఓ దస్రు నాయక్, అధికారులు ఉన్నారు.

# విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, మార్చి –05( విజన్ ఆంధ్ర)విద్యార్థులు ఏలాంటి భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌలిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, కోడిగుడ్లు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డు లెక్కలను క్షుణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారం అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్దం కావాలని హితబోధ చేస్తూ, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, పరీక్షలకు మరో 9 రోజులు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. ఒత్తిడి ని అధికమిచ్చేందుకు కొంత సమయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, యోగా లాంటివి విద్యార్థులు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని తెలిపారు. బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని, ఆర్యోగంగా ఉంటే చదువు మీద దృష్టి పెడుతామని కలెక్టర్ సూచించారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఏకాగ్రతతో సిద్దమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీవో జ్యోతి, ప్రిన్సిపాల్ కె. శ్రీ లత, వైస్ ప్రిన్సిపాల్ డి. సంధ్యారాణి, ఉపాధ్యాయులు సిహెచ్. ఏల్లిశ్వరి, జి. సంధ్యారాణి, కె. విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు సమర్పించిన భక్తులు



సూర్యాపేట మార్చి 05:(విజన్ ఆంధ్ర)శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయంలో గురువారం భక్తులు బోనాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాలు పొంగళ్లతో కూడిన బోనాలు సమర్పించారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆ తల్లిని ప్రత్యేకంగా ప్రార్థించానని అన్నారు. శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య అనుగ్రహం ప్రతి ఇంట్లో వెల్లివిరియాలని అందరూ సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎంకటి శేఖర్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాయకులు పందిరి మల్లేష్, కనుక వెంకన్న, కనుకు రేణుక, కోడిదల శ్రీనివాస్ రెడ్డి, మద్దేబోయిన శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలో పారిశు ధ్యని పరిశీలించిన కమిషనర్



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 5 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ నగర పాలక సంస్థ కమీషనర్ గురువారం డివిజన్లలో పర్యటించారు. పర్యటనలో భాగంగా డివిజన్ నెంబర్ 47లో షాషాబ్ గుట్ట ,డీకే రెడ్డి కాలనీ, హర్షద్ కిరాణా,చెన్నయ్య ఇంటి ప్రాంగణంలో పర్యటించారు. అందులో భాగంగా శానిటేషన్ సమస్యలను వాటర్ సప్లై సమస్యలను ప్రజల అడిగి తెలుసుకున్నారు .త్వరలోనే సమస్యలు తీరు స్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హాలీమా తస్నీం, ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ భాగం, టౌన్ ప్లానింగ్ విభాగం పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య శిబిరం



సూర్యాపేట మార్చి 05:(విజన్ ఆంధ్ర)సూర్యాంట పట్టణంలోని రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు కంటి సమస్య లు, దంత సమస్యలు, మోకాళ్ల నొప్పులు, స్త్రీ లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు , జనరల్ ఆరోగ్య సమస్యల చికిత్స కోసం సూర్యాపేట జనరల్ ఆసుపత్రి కి చెందిన వైద్యులు డాక్టర్ మీలా సందీప్, డాక్టర్ రాజేష్, డాక్టర్ మంత్రు నాయక్,డాక్టర్ యశ్వంత్,డాక్టర్ రేఖ, డాక్టర్ హితేష్ లు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా స్థానిక వార్డు కౌన్సిలర్ వల్దాసు లక్ష్మి శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి వైద్య చికిత్స పొందాలని అన్నారు. రాజీవ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జి వాసవి మాట్లాడుతూ డిఎంహెచ్ వొ వెంకటరమణ ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఈ శిబరంలో సూర్యాపేట జనరల్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్,కంటి పరీక్షలు, గైనకాలజికి సంబంధించిన వైద్యులు, చిన్నపిల్లల వైద్యులు విచ్చేశారని, కావున ఆసుపత్రి పరిధిలోని ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఈ శిబిరంలో పేషంట్లను పరీక్షించి అవసరమైన రోగ నిర్ధారణ పరిక్షలతో పాటు వారికి మందులు ఉచితంగా ఇచ్చారు. విచ్చేసిన పేషంట్లకు బీపీ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు ఉచితంగా అ అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయరత్న హైస్కూల్‌కు సిబిఎస్ఈ అనుబంధం అఫిలియేషన్




బోడుప్పల్,మార్చి 05(విజన్ ఆంధ్ర) : పీర్జాదిగూడలోని శంకర్ నగర్ ప్రాంతంలో ఉన్న విజయరత్న హై స్కూల్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ లభించిందని, పాఠశాలకు 3630649 అఫిలియేషన్ నంబర్‌ను కేటాయించారని పాఠశాల డైరెక్టర్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ ఆధునిక విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సీబీఎస్ఈ అనుబంధం పొందినట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం పిపి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఆసక్తి గల తల్లిదండ్రులు తమ పిల్లల అడ్మిషన్ల కోసం పాఠశాలను సంప్రదించాలని కోరారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ౯౯ రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలి

## పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం..

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..




సూర్యాపేట మార్చి 05:(విజన్ ఆంధ్ర)జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీతారామారావు తో కలిసి ముందుగా జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి ఎర్రివ్ అలీవ్ కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు వ్యవసాయం అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులువిత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శిరీష, సిపిఓ యాదగిరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల ౦6 వ తేదీన మొయినాబాద్ లో రైతు వ్యవసాయ శిక్షణ కార్యక్రమం

మొయినాబాద్ , మార్చి 05 (విజన్ ఆంధ్ర): ఈ నెల 06 వ తేదీన మొయినాబాద్ లోని రైతు వేదిక వద్ద రైతుల కోసం వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందనిమొయినాబాద్ .ఏ ఇ.ఓ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు,ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు,మట్టి పరీక్ష ప్రాముఖ్యతనూతనంగా అభివృద్ధి చేసిన మెరుగైన వరి రకాలు, పీఎం కిసాన్ వివరాలు,ఎరువుల బుకింగ్ యాప్ వినియోగం, పంట నమోదు పై ముఖ్య సూచనలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు ,సర్పంచ్‌లు, మరియు వార్డు సభ్యులు పాల్గొన వలసిందిగా కోరారు రైతులు తప్పకుండా హాజరై ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఉపయోగకరమైన సమాచారం పొందాలని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలు పరిశీలన

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 05 (విజన్ ఆంధ్ర) : అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి. గురువారము దుద్యాల మండలం ఒకటి రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలు ఎంత మంది ఉన్నారు, శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిస్థితి పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయం అయినందున పిల్లలతో పాటు కలెక్టర్ భోజనం చేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, సూపర్వైజర్ జయశ్రీ, నిర్మల,అంగన్వాడి టిచర్ లు , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పని పరిస్థితులలో ఎంచుకున్న సెక్స్ వృత్తి ఈతరంతోనే అంతం కావాలి


## ముఖ్య అతిథుల వెల్లడి



నిజామాబాద్ మార్చ్ 05: (విజన్ ఆంధ్ర)తప్పని పరిస్థితుల్లో ఎంచుకున్న ఈ సెక్స్ వృత్తిని ఈ తరంతో వదిలి భవిష్యత్ తరాలకు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా సెక్స్ వర్కర్ల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా హాజరై వారు మాట్లాడుతూ ముందుగా సిపి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పోలీస్ శాఖ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల కోసం వారి జాగ్రత్త కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వారు చెప్పారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లో గల స్నేహ సొసైటీ పర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తప్పని పరిస్థితుల్లో ఈ వృత్తిని ఎంచుకోనీ తమ కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందని తెలిపారు.. కానీ ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం పూర్తిగా కొనసాగించరాదని సూచించారు. ఈ వృత్తి మీ తరం వరకే ఆగిపోవాలని తెలిపారు. తమ పిల్లలు కూడా ఈ వృత్తిని ఎంచుకొని వారి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులుగా మీపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలాగే సెక్స్ వర్కర్లకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయన్నారు. మీ హక్కుల కోసం పోలీస్ శాఖ , షీ టీమ్ , భరోసా సెంటర్ అందుబాటులో ఉందని తెలిపారు.. తమ వద్దకు వచ్చే వారు డ్రగ్స్ గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలు వాడి రావడం జరుగుతుందని అటువంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే కొంతమంది తమ వద్దకు వచ్చే వారి పట్ల దౌర్జన్యాలకి హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పాల్పడుతూ ఉండడం జరుగుతుందని అలాంటి దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సిద్దయ్య , జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ పురుషోత్తం మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఏ. వికాస్, డిపిఎం సుధాకర్, సిపిఓ మొయిజ్ అహ్మద్ ,సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు,తాటి వీరేశం గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటేశ్వరరావు తదితరులు స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శివ మరియు ఎస్ ఎస్ కె మేనేజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన సిబ్బంది ని మరియు పీర్ ఎడ్యుకేటర్లను ఆఫీస్ సిబ్బందిని మరియు మహిళా సెక్స్ వర్కర్లను సన్మానించడం జరిగింది.

# సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్‌లో శాస్త్రీయ పద్ధతులను పాటించాలి

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి పీర్జాదిగూడ మోడల్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కమిషనర్,జోనల్ కమిషనర్,డీప్యూటి కమిషనర్



బోడుప్పల్,మార్చి05(విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ మోడల్ డంపింగ్ యార్డ్ (సాలిడ్ వెస్ట్ పార్క్ & ప్రాసెసింగ్ యూనిట్)ను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి గురువారం సందర్శించి అక్కడ జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లు రాధిక గుప్తా, హేమంత్ కేశవ్ పాటిల్ , బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజతో కలిసి డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న వ్యర్థాల వర్గీకరణ ప్రక్రియ, కంపోస్ట్ తయారీ విధానంపై సమీక్ష నిర్వహించారు. తడి, పొడి వ్యర్థాలను వేరు చేసే విధానం, సేకరించిన తడి వ్యర్థాల నుండి కంపోస్ట్ తయారీ, ప్రాంగణ పరిశుభ్రత మరియు నిర్వహణపై అధికారులు కమిషనర్‌కు వివరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూవ్యర్థాల వర్గీకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్‌లో శాస్త్రీయ పద్ధతులను కచ్చితంగా పాటించాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. అలాగే డంపింగ్ యార్డ్ ప్రాంగణం పరిశుభ్రతను నిరంతరం పాటిస్తూ కంపోస్ట్ తయారీ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఇ (ఎస్‌డబ్ల్యూఎమ్) కె. జాహ్నవి శశాంక్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బహుమతిగా 'పులిగుండల ఎకో–టూరిజం థీమాటిక్ ఇన్‌స్టాలేషన్



ఖమ్మం, మార్చి 5 (విజన్ ఆంధ్ర)జిల్లాలోని పులిగుండల ఎకో–టూరిజం ప్రాంతం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా రూపొందించబడిన ఒక వినూత్నమైన 'వాటర్ ఫౌంటెన్' స్మారక చిహ్నాన్ని ఖమ్మం జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ) శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్, పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ మేడంకు బహుకరించారు. ఈ ఫౌంటెన్‌ను రెండు నెమళ్ల ఆకారంలో అందంగా రూపొందించారు, సహజ జలపాతంలా నీరు ప్రవహిస్తుంది. విద్యుత్ దీపాల వెలుగులు దీనికి అదనపు అంశాలను జోడించాయి. "పులిగుండల ఎకో–టూరిజం" లోగోను ప్రత్యేకంగా ఈ కళాకృతిపై 3ణ–ముద్రించారు, ఇది పర్యావరణ–టూరిజం అభివృద్ధిని హైలైట్. ఈ సందర్భంగా, అటవీ శాఖ అధికారులు పులిగుండల ప్రాజెక్ట్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. అటవీ సంరక్షణ చర్యలు మరియు నీటి వనరుల లభ్యత పెరగడం వల్ల ఈ ప్రాంతంలో వన్యప్రాణుల సాంద్రత గత కొన్ని సంవత్సరాలుగా గణనీయంగా పెరిగిందని అధికారులు వెల్లడించారు. ఇది పర్యావరణ సమతుల్యత, పర్యాటక రంగానికి మంచి సంకేతం. కార్యక్రమంలోముఖ్య అతిథులు గావరంగల్ సర్కిల్ డాక్టర్ భీమా నాయక్, శ్రీమతి ప్రియాంక వర్గీస్, ఇతర సీనియర్ అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు. డి ఎఫ్ ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాటల్లో చెప్పాలంటే:"ఖమ్మం జిల్లాలో పర్యావరణ–పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా, ప్రకృతి అందాలను అందరికీ పరిచయం చేయాలనే లక్ష్యంతో మేము ఈ నేపథ్య జలపాతాన్ని రూపొందించాము. పులిగుండల ప్రాంతంలో వన్యప్రాణుల సాంద్రత పెరుగుతోంది, ఈ ప్రాంతంలో తీసుకున్న సంరక్షణ చర్యల ఫలితంగా ఇది స్పష్టంగా కనిపిస్తుంది. వన్యప్రాణుల సంఖ్య పెరగడం చూసి మేము చాలా సంతోషంగా ఉన్నాము. పి సి సి ఎఫ్ మేడమ్ కార్యాలయంలో ఈ ఫౌంటెన్‌ను ఏర్పాటు చేయడం మాకు గర్వకారణం." అని తెలిపారు.

## కౌన్సిలర్ కాకర్ల నారాయ ణమ్మ ను సన్మానించిన రిటైర్డ్ టీచర్



నారాయణపేట మార్చి 5 (విజన్ ఆంధ్ర) నారాయణపేట మున్సిపాలిటీలో మూడో వార్డు నుంచి ఎన్నికైన కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ను గురువారం మక్తల్ కు చెందిన రిటైర్డ్ టీచర్ పాదువల్లి జనార్ధన్ ముదిరాజ్ నారాయణపేట కు వచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనార్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇదివరకు ఉన్న అనుభవాన్ని క్రోడీకరించి వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇంత దూరం వయసు పై బడిన వచ్చి తనను సన్మానించినందుకు కాకర్ల నారాయణమ్మ కృత్ఞతలు తెలిపారు. పెద్దల ఆశీస్సులు ఉండాలని ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని అన్నారు.

## ధర్మారం హైస్కూల్లో భోజన ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధ 05 మార్చి సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలదుబ్బాక మండలం ధర్మారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నం, ఆలుగడ్డ టమాటా, టమాటా చారు లను పరిశీలించారు. రోజు కామన్ డైట్ మెనూ పాటిస్తూ రుచికరంగా ప్రతి వంట విద్యార్థులకు సరిపోయేవిధంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట ప్రక్రియను ఆహారం రుచికరంగా వండి విద్యార్థులకు పెట్టించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాల మొత్తం కలియ తిరుగుతూ 4 వ తరగతికి వెళ్ళివిద్యార్థులతఆప్యాయంగాపలకరించారు. విద్యార్థులతో పద్యాలను కథలనుచదివించివిద్యార్థినిఅభినందించారు. పాఠశాల మీసబ్జెక్టుటుగ్రంథాలయంలో పలుపుస్తకాలలోని కథలుచదవాలని,కథలలోని సారాంశాన్ని మీ టిచర్నుఅడిగితెలుసుకోవాలని సూచించారు. పద్యాలు గట్టిగా బిగ్గరగా పలు మార్లు చదివితేకంఠస్థంఅవుతుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనం బాగా తినాలని చదువుతో పాటు ఆటలు అందుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పిల్లలకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారం పెట్టాలని ఆకుకూరలు, మునగాకు, గుడ్లు పెట్టాలని టిచర్ ను ఆదేశించారు.


# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , మార్చి 05 (విజన్ ఆంధ్ర) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి ఉగాది లోపు గృహప్రవేశాలు చేయాలి–జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి ఉగాది పండుగకు ముందే పూర్తిచేసుకుని గృహప్రవేశాలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ లబ్ధిదారులకు సూచించారు.గురువారం తిప్పర్తి మండలం, శిలార్మియా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పేద ప్రజలకు స్వంత గృహాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల సహాయంతో లబ్ధిదారులు తమ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారు రాయి కరుణమ్మ ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అయిందని అడిగారు. అప్పులు తీసుకుని ఇళ్లు కట్టుకోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను పూర్తిచేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. గ్రామాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో మురుగు, చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని,ప్రైవేట్ స్థలాల్లో చెత్త వేస్తే సంబంధిత వ్యక్తులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, ఊరి అవతల చెత్త నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ,గ్రామాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా అధికారులతో కలిసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జానయ్య ,హౌసింగ్ ఏఈ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జలగం వెంగళ రావు భవన్ అని పేరుపెట్టాలి

కల్లూరు, మార్చి 05(విజన్ ఆంధ్ర)పేరువంచ గ్రామ పంచాయితీ కార్యాలయానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి సర్దార్ జలగం వెంగళ రావు పేరు పెట్టాలని కోరిన జలగం అనుచరులు మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు, కొండపల్లి రాధాకృష్ణ .సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు పేరు పెట్టినందుకు నాయకులకు పాలకులకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లకు అభినందనలు తెలిపిన కల్లూరు మండలం పేరువంచ గ్రామం మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు,సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ.మండలం లో గల పేరువంచ గ్రామం పంచాయితీ కార్యాలయానికి కూడా స్వర్గీయ సర్దార్ జలగం వెంగళ రావు పెట్టాలని పేరువంచ గ్రామ పంచాయితీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు,కొండపల్లి రాధాకృష్ణ గత ప్రభుత్వం లో పంచాయితీ రాజ్ శాఖ ద్వారా ఆర్డర్ కాపి ని పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్,ఎంపీవో,జిల్లా కలెక్టర్ లకు పంపడం జరిగింది. అప్పటి పాలక వర్గం జి వో ని రాజకీయ కారణాల వలన పేరు పెట్టకుండా నిలిపి వేశారు అని మాజీ ఎంపీటీసీ తెలిపినారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రములో, జిల్లా, నియోజకవర్గం, గ్రామం లో అధికారం లో ఉన్నందున సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి



దయానంద్ ని , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ ని ఇట్టి విష్యం పైన కలుగ చేసుకొని పేరువంచ గ్రామ పంచాయితీ కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగాళరావు పేరును పెట్టాలని పేరువంచ ప్రజల కోరిక ని తీర్చాలని మాజీ ఎంపీటీసీ కొండపల్లిశ్రీనివాస రావు, కొండపల్లి రాధాకృష్ణ కోరినారు.

# ములుగు మున్సిపాలిటీలో కౌన్సిలర్లందరి అనుమతి లేని టెండర్లను రద్దు చేయాలి



ములుగు మార్చి 05;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు మున్సిపాలిటీ లో తోటి కౌన్సిలర్ల అనుమతి లేని టెండర్లను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ కు వినతి పత్రాన్ని అందించిన ప్రతిపక్ష కౌన్సిలర్లు. ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో గత నెల ఫిబ్రవరి 26న, రూ:15 కోట్లకు కౌన్సిల్ అనుమతి లేకుండా టెండర్ కు పిలవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వెంటనే టెండర్ ను రద్దు చేయాలని, ములుగు జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ములుగు మునిసిపాలిటీ లో అభివృద్ధికి వేసే టెండర్లకు కౌన్సిలర్ల నిర్ణయాలను పరిగణలోకి తీసుకోనీ టెండర్ కు పిలుస్తూ, పాత టెండర్ ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచిన చేశారని వారన్నారు. మున్సిపల్ లో 60 కోట్ల నిధులు నిల్వ ఉన్నాయని, వాటికి టెండర్లు ఎవరిస్తున్నారో ? ఎవరు పాడుతున్నారో ? తెలియని అయోమయ పరిస్థితిలో ములుగు మున్సిపాలిటీ ఉందన్నారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులు చేయాల్సింది ఉన్నప్పటికీ పూర్తిస్థాయి పాలకవర్గం అనుమతులు తీసుకోలేక పోవడంతో అభివృద్ధి కి ఆటంకం వాటిల్లేల మున్సిపాలిటీ పాలకవర్గం వ్యవహరిస్తుందని. వివిధ వార్డుల ప్రజలు మున్సిపాలిటీ అయిందని మురిసి పోయారు. తీర పాలకవర్గం పరిస్థితి చూస్తే ప్రజల ఆశలు నిరాశలే ఎదురయ్యేలా ఉన్నాయని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర కౌన్సిలర్లు గండ్రకోట వాణి కుమార్, పోరిక రాజు, బిజెపి కౌన్సిలర్ కొత్త సురేందర్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు కోయిల లక్ష్మి, బైకాని సునీత ఓదెలు, రేసోజు పద్మ వేణుగోపాలచారి, బైకాని అనూష సాగర్, గోనెల భరత్ కుమార్ లు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగులు వేలాదిగా తరలిరండి

## పిలుపునిచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



ధర్మపురి:05,గురువారం.. విజన్ ఆంధ్ర..ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ కులస్తులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో న్యాయం జరిగే విధంగా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి సన్మాన సభకు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే మాదిగ ఉద్యోగులంతా వేలాదిగా తరలి రావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. రేపు అనగా శుక్రవారం (తేది 06-03-2026) మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ లోని హైటెక్ సిటీ లోని శిల్పకళా వేదికలో తెలంగాణ రాష్ట్ర మాదిగ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ తో పాటు తెలంగాణ రాష్ట్ర మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మాదిగ ఉద్యోగులు వేల సంఖ్యలు తరలివచ్చి ముఖ్యమంత్రి కి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మఇండ్లనిర్మాణం సకాలంలో చేపట్టండి



ఊట్కూర్, మార్చి5 ( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని లబ్ధిదారులు సకాలంలో నిర్మాణ పనులుపూర్తిచేయాలని గృహనిర్మాణ శాఖ ఏఈ ప్రేమ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు డి. యజ్ఞేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిసూర్యప్రకాశ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎం. భరత్ అన్నారు. గురువారం ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఇందిరమ్మ ఇంటినిర్మాణానికిభూమిపూజ చేశారు. అంతకుముందు లబ్ధిదారురాలు శారదా భానుచందర్ కు గృహ నిర్మాణ మంజూరుపత్రంపంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంతో పాటు లబ్ధిదారులకు సొంతింటికల సహకారమవుతుందనిఅన్నారు. ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు ఉచిత ఇసుక సరఫరాతో పాటు బిల్లులు దశలవారీగా వారి బ్యాంకు ఖాతాలోజమచేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిసహకారంతో ఊట్కూర్ మండలానికి అధికంగా ఇండ్లు మంజూరు చేయిస్తామని అన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొక్కులింగం, పంచాయతీ సిబ్బంది పోలప్ప, నాయకులు కొక్కులక్ష్మణ్, భక్కితిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేస్తున్న అధికారులు నాయకులు.

# తప్పుడు ధ్రువపత్రాలతో సీఈఓగా చలామణి అవుతున్న వారి మాటేంటి


**–కల్లూరు విశాల సహకార సంఘంలోసంచలనం**

**జిల్లా అధికారుల తక్షణ జోక్యం అవసరం**

**–మాజీ సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు**

కల్లూరు, మార్చి 5 (విజన్ ఆంధ్ర ) :ధాన్యం కమిషన్ సంగతి తేల్చారు సరే అక్రమంగా సీఈవో గా చలామణి అవుతున్న వ్యక్తిపై మాత్రం చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీస్తున్న విశాల సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎందుకు నిగ్గు తెల్చడం లేదు దీనిపై కూడా సమగ్ర విచారణ జరపాలని అడుగుతున్న మాజీ సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు. సంబంధిత అధికారుల నుండి సరియైన విచారణ జరగటం లేదని నేషనల్ గ్రీవెన్స్ ఆశ్రయించిన కృష్ణశెట్టి దీనిపై స్పందించిన నేషనల్ గ్రీవెన్స్ తెలంగాణ ప్రభుత్వంకు, సంబంధిత సహకార శాఖకు జిల్లా కలెక్టర్ కు, తగిన విచారణ నిమిత్తము ఆదేశాలు జారీ చేసిన సంఘటన వెలుగు చూసింది. చర్యలు తీసుకోకపోవడంలో సర్వత్ర విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి. కల్లూరు విశాల సహకార పరపతి సంఘంలో సీఈఓగా వ్యవహరిస్తున్న బీరవెల్లి శ్రీనివాసరావు నియామకం, హోదా, ప్రమోషన్ వ్యవహారం పై తీవ్ర వివాదం నెలకొంది. తప్పుడు ధ్రువపత్రాలతో ఆయన సీఈఓగా చలామణి అవుతున్నారని ఆరోపిస్తూ, సంబంధిత రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కిష్టంశెట్టి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సహకార శాఖకు 11 ఏప్రియల్ 2024 న గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, 7 నవంబర్ 2024 న విచారణ అధికారి ఉషారాణి సంఘంలో పరిశీలన చేపట్టారు. అయితే విచారణలో పలు కీలక అంశాలు పట్టించుకోలేదని ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. నేను క్లర్క్‌గా మాత్రమే చేరానుసంఘ సీఈఓగా వ్యవహరిస్తున్న బీరవెల్లి శ్రీనివాసరావు తన లిఖిత పూర్వక వాంగ్మూలంలో 2006 లో క్లర్క్‌గా మాత్రమే చేరాను, సబ్ స్టాఫ్‌గా పనిచేయలేదని పేర్కొన్నట్లు



సమాచారం. కానీ ఆడిట్ రిపోర్టులు, బ్యాంక్ త్రైమాసిక తనిఖీ నివేదికల్లో ఆయనను సబ్ స్టాఫ్ గా చూపినట్టు ఆధారాలు ఉన్నాయి. తీర్మానాల్లో పేరు లేదు, ప్రమోషన్ ఎంట్రీ లేదుజీ.ఓ.ఎంఎస్. నెం.151 ప్రకారం సంఘంలో ఎం.వి.ఆర్.బి.చారి సీఈఓగా, పి.పుల్లారావు స్టాఫ్ అసిస్టెంట్‌గా మాత్రమే తీర్మానాల్లో నమోదు చేసినట్టు తెలుస్తోంది. బీరవెల్లి శ్రీనివాసరావు పేరు ఎక్కడా స్టాఫ్ అసిస్టెంట్ గానీ, ప్రమోషన్ పొందిన ఉద్యోగిగా గానీ నమోదు కాలేదని ఫిర్యాదు దారు పేర్కొన్నారు.31 మార్చ్ 2021న జరిగిన తీర్మానంలో సీఈఓ బాధ్యతలు అప్పగించడం మాత్రమే ఉందని, కానీ సీఈఓగా ప్రమోషన్ అని ఎక్కడా నమోదు కాలేదని ఆరోపిస్తున్నారు. సర్వీస్ రిజిస్టర్‌లో కూడా ప్రమోషన్ ఎంట్రీ లేనట్టు తెలిపారు. అంతేకాకుండా, తీర్మానం పుస్తకంలో చివరలో వేరే చేతి రాతతో పదాలు ఇరికించి రాసినట్లు అనుమానం వ్యక్తమవుతోందనీ కిష్టశీ శెట్టి తెలిపారు. విచారణలో కీలక రికార్డులు పరిగణనలోకి తీసుకోలేదా అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఫిర్యాదు మేరకు జరిగిన విచారణలోలిపూర్వ సీఈఓ వాంగ్మూలం తీసుకోలేదనిపాలకవర్గ తీర్మానాలు పరిశీలించలేదనిజిల్లా సహకార అధికారి ఉత్తర్వులు చూడలేదనివార్షిక ఆడిట్ రిపోర్టులు, బ్యాంక్ మూడు నెలల ఇన్స్పెక్షన్ నివేదికలు పరిగణనలోకి తీసుకోలేదనిఆరోపిస్తున్నారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ సరియైన సాక్ష్యాలు లేవు అంటూ విచారణ ముగించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచారణ అధికారి గతంలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో అదే సంఘానికి ఆడిటర్‌గా పనిచేసినట్టు సమాచారం. ఆ సమయంలో బీరవెల్లి శ్రీనివాసరావును సబ్ స్టాఫ్‌గా ధ్రువీకరించినట్టు ఆధారాలు ఉన్నాయి. దేని ఆధారంగా ధ్రువీకరించారు అన్న ప్రశ్నకు సమాధానం లేదని ఫిర్యాదుదారు ప్రశ్నిస్తున్నారు. రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలి, తీర్మానం పుస్తకం, క్యాష్ వోచర్లు, ఆడిట్ రిపోర్టులు, సర్వీస్ రిజిస్టర్, బ్యాంక్ తనిఖీ నివేదికలు తదితర పత్రాలన్నిటినీ జిల్లా సహకార అధికారి స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. లిరికార్డుల్లో లేని హోదాతో సీఈఓగా వ్యవహరించడం చట్ట విరుద్ధంలి : సభ్యుల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి అని ఫిర్యాదుదారు ప్రభుత్వాన్ని కోరారు. నేషనల్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం కల్లూరు సహకార వర్గాల్లో సంచలనంగా మారింది. ఎట్టకేలకు చేసిన అక్రమాలలో ఒకటైన బయటపడిందని అధికారులను అభినందిస్తూ ధాన్యం కమిషన్ సంగతి సరే అక్రమార్గంలో అధికారిగా సీఈఓ గా అక్రమార్గములలో చలామణి అవుతున్న సంగతి ఇంకా తేలలేదా అంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మేము చేసిన పోరాటం ఫలించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ అక్రమ సీఈఓ సంగతి వెలుగులోకి తెస్తామని కిష్టం శెట్టి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శక విచారణ చేపట్టి నిజాలు వెలికితీయాలనే డిమాండ్ జోరందుకుంది. ధాన్యం కమిషన్ సంగతి తేల్చిన అధికార యంత్రాంగం తప్పుడు పత్రాలతో అక్రమంగా సీఈఓ గా చలామణి అవుతున్న వ్యక్తిపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ కు తపస్ సన్మానం

## విజన్ నారాయణపేట లక్ష్యాన్ని విన్నవించిన తపస్



నారాయణపేట మార్చ్ 5 (విజన్ ఆంధ్ర) నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్ ను, రెండవ వార్డ్ కౌన్సిలర్ సౌజన్య కృష్ణారెడ్డి లను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ పక్షాన బుధవారం రాత్రి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగావారిని అభినందిస్తూ నారాయణపేట సమస్యలు, ప్రగతికి సూచనల పేరుతో విజన్ నారాయణపేట లక్ష్యాన్ని వారికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహా రవీందర్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ గుంపు బాల్రాజ్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి సీతారాములు తిరుపతయ్య సౌభాగ్య లక్ష్మీ పద్మావతి విజయలక్ష్మిమండల నాయకులు రవికుమార్, లక్ష్మణ్, చిన్న నరసింహులు అంబరీష్ కరుణాకర్ కృష్ణవేణి ప్రియాంక ఐశ్వర్య ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# 'ప్రవర-26 గవర్నెన్స్, కంప్లయన్స్ సదస్సు నిర్వహించిన కేర్




హైదరాబాద్, మార్చి 05 (విజన్ ఆంధ్ర) : రోగులకు సురక్షితమైన వైద్యం అందించడంలో చట్టపరమైన నిబంధనలు, పారదర్శక వ్యవస్థలు ఎంత ముఖ్యమో తెలియజేయడానికి కేర్ హాస్పిటల్స్ 'ప్రవర-2026' కేర్ గవర్నెన్స్, కంప్లయన్స్ సమ్మిట్ 2.0(సీజీజీఎస్) పేరుతో రెండు రోజుల సదస్సును ప్రారంభించినట్లు కేర్ హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ పవన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సురక్షితమైన వైద్య సేవల కోసం చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించడం అనే అంశంతో ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని హోటల్ హయత్ ప్లేస్‌లో జరుగుతుందని తెలిపారు. సదస్సులో హాస్పిటల్స్ అడ్మినిస్ట్రేటర్స్, న్యాయ నిపుణులు, కంప్లయన్స్ అధికారులు, క్వాలిటీ బృందాలు పాల్గొని ఆసుపత్రులలో గవర్నెన్స్ వ్యవస్థలను మరింత బలపరచడం గురించి చర్చించారు. బలమైన చట్టపరమైన వ్యవస్థలు ఉంటే రోగుల భద్రత, పారదర్శకత, ప్రజల నమ్మకం మరింత పెరుగుతాయని నిపుణులు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో హైదరాబాద్ అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జయశ్రీ, లోక్ అదాలత్ సభ్యురాలు డాక్టర్ అమితా రాణి, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7వ తేదీన దివ్యాంగుల కొరకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం

నల్లగొండ ఆర్ సి, మార్చి 05 (విజన్ ఆంధ్ర) : దివ్యాంగుల మరియు వయో వృద్దులు సమస్యల దృష్ట్యా వారి కోసము ప్రతి నెల మొదటి శనివారము ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 వరకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున నల్లగొండ జిల్లాలోని వివిధ సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులు మరియు వయో వృద్దులు ఈ నెల మొదటి శనివారము అనగా తేదీ. 07-03-2026 ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరములో ఏర్పాటు చేయబడు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమమునకు హాజరై, మీ యొక్క సమస్యలు త్వరితగతిన పరిష్కారము కొరకు ప్రత్యేక ప్రజావాణి ద్వారా నేరుగా జిల్లా కలెక్టర్ మరియు మీ సమస్యకు సంబంధించిన జిల్లా అధికారులను కలిసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలనీ తెలిపారు. మీ యొక్క సమస్యలను పరిష్కరించుకొనుటకు దివ్యాంగుల మరియు వయో వృద్దులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# ఐనవోలు మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ: జిల్లా ప్రతినిధి మార్చి5 (విజన్ ఆంధ్ర) హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని తహసీల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి అధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. అనంతరం రికార్డు రూమును పరిశీలించి భూ భారతి దరఖాస్తులు, సాదా బైనామా కేసుల వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సమీపంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) అమలుపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి పనులు, సిబ్బంది పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయానికి అదనపు గదుల నిర్మాణం అవసరమని ఎంపీడీవో నర్మద కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అందుకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఏటూరు నాగారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు

## బంగారు పతకం ప్రైజ్ మనీ సాధించిన విద్యార్థులు



ములుగు మార్చి 05;విజన్ ఆంధ్ర ప్రతినిధిఏటూర్ నాగారం: రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఏటూరునాగారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపించారు. 8వ స్టేట్ లెవెల్ షాన్ ఖాన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో విద్యార్థి వసంత, విశాల్, సాయి, జునగరి రాకేష్ లు బంగారు పతకాలు సాధించారు. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లాలో జరిగిన పోటీలలో సీనియర్ విభాగంలో విశాల్ సాయి విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ తో పాటు కప్పు మెడల్ మనీ ప్రైస్ సాధించాడు. జూనియర్ విభాగంలో రాకేష్ గోల్డ్ మెడల్ గా సాధించగా కరాటే మాస్టర్ ఎండి అబ్బు ఎండి. హుస్సేన్‌శాలువాలతో సన్మానించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ కొయ్యడ మల్లయ్య అభినందించారు

# మణుగూరులో కలెక్టర్ అంకిత్ సుడిగాలి పర్యటన

## ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించము

## నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు ఆదేశాలు



కొత్తగూడెం బ్యూరో మార్చి 06 (విజన్ ఆంధ్ర)జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం మణుగూరు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల, గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వ గది, ఔట్‌పేషంట్ విభాగం, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు సేవాభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం గురించి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌లో ఆహార తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు తదితర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది ఫలితాలను తెలుసుకొని ఈసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గిరి యూనిట్ ద్వారా సరఫరా అవుతున్న చిక్కీలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం మరియు ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, హాజరు వివరాలు, త్రాగునీటి సదుపాయం, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. పిల్లలకు పోషకాహారం నాణ్యంగా అందేలా, కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూసేకరణ, పరిహార పంపిణీ ప్రక్రియను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప,మార్చి 5 (విజన్ ఆంధ్ర) జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ పార్కుల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ, పరిహార పంపిణీ ప్రక్రియలను పెండింగ్ లేకుండా. పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సీసీఎల్ఏ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మితో కలిసి. నేషనల్ హైవేల విస్తరణ, నిర్మాణం కోసం భూసేకరణ చేసినప్పుడు, భూ యజమానులకు చెల్లించే పరిహారానికి (ఆర్ఆర్ఏహెచ్ఏ) సంబంధించి సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు. జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి వారి సూచనల మేరకు. జిల్లాలో చేపట్టిన అన్ని రకాల భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. జాతీయ రహదారులు, ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం అధికారులు భూసేకరణ చేసినప్పుడు, భూ యజమానులకు పరిహారం చెల్లించే ప్రక్రియలో భాగంగా భూసేకరణ కారణంగా భూ యజమానులు ఎదుర్కొనే నష్టాలకు పరిహారం చెల్లించడం, భూసేకరణ తర్వాత భూ యజమానులకు నిర్వహణ భత్యం చెల్లించడం, భూసేకరణ కారణంగా ప్రభావితమైన భూ యజమానులకు పరిహారం చెల్లింపునకు గల అర్హతలను రెవెన్యూ యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా చేపట్టాలన్నారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. రోడ్డు విస్తరణ, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విసి కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ అధికారులు, సంబంది సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి తనయుడి వివాహం: ప్రత్యేక ఆకర్షణగా 'పాదయాత్ర' బంధువులు





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 05, (విజన్ ఆంధ్ర) తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య - సాక్షిల వివాహ వేడుకలో ఒక అపురూప ఘట్టం చోటుచేసుకుంది. రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీల మధ్య.. నాడు భట్టి విక్రమార్కతో కలిసి అడుగులేసిన సామాన్య ఆదివాసీ మహిళలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అడవి బిడ్డల అనుబంధయగత ఎన్నికలకు ముందు సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోథ్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో వీరంతా భాగస్వాములయ్యారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాజైనూర్ మండలం బూసిమెట్ట కు చెందిన వాలే లక్ష్మీబాయి, డాకూర్ రుక్మబాయి, దుర్గ సిందు, ఎఉట్నూరు మండలం దేవగూడకు చెందినమరప గంగుబాయి, సుమన్ బాయి, సీడం లక్ష్మీబాయి.ఎవీరంతా పాదయాత్ర ఆద్యంతం ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా, ఎండ తీవ్రతకు భట్టి గారు అలసిపోకుండా, ఆయనకు ఆరోగ్యం దెబ్బతినకుండా తమ సంప్రదాయ ఆదివాసీ పానీయాలను అందించి ఆత్మీయతను చాటుకున్నారు.ఎమరువని కృతజ్ఞత.. పెళ్లి పీటలపై గౌరవయపదవులు వచ్చినా పాత మిత్రులను మరువని భట్టి విక్రమార్క గారు, తన కుమారుడి వివాహానికి వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఎవివాహ వేడుకకు హాజరైన ఆ ఆదివాసీ మహిళలను భట్టి దంపతులు ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కేవలం అతిథులుగా మాత్రమే కాకుండా, వారికి వివాహ వేదికపైనే ప్రత్యేక స్థానం కల్పించి కూర్చోబెట్టడం అందరినీ ఆకట్టుకుంది.ఎరాజకీయాల్లో మానవ సంబంధాలకు, కృతజ్ఞతకు ఈ ఘటన నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం



కల్లూరు,మార్చి05(విజన్ ఆంధ్ర )మున్సిపల్ కార్యలయం లో చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ అధ్యక్షతలో 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం గురువారం పురపాలక భవనంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు అమలు చేసే 10 ముఖ్య అంశాలపై కౌన్సిలర్లు చర్చించారు. చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ,ప్రభుత్వం సూచించిన 10 అంశాలను 20 వార్డుల్లో పకడబందీగా అమలు చేస్తాం అని . పరిసరాల పరిశుభ్రత నుంచి ప్రభుత్వ ఫైళ్ల క్లియరెన్స్ వరకు అందరూ కలిసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు, కార్మికులు భాగస్వాములుగా మొబైల్ యాప్‌లో పురోగతి ట్రాక్ చేస్తామని తెలిపారు. ప్రధాన 10 అంశాలు ఐన పరిసరాల పరిశుభ్రత, వార్డుల్లో పూర్తి క్లీనప్ ప్రారంభంపెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజల అర్జులు 100% పరిష్కారంఆరోగ్యం,వైద్య శిబిరాలు, ఆసుపత్రుల మెరుగుదల అరైవ్-అలైవ్,రోడ్డు భద్రత, మరమ్మత్తు పనులుసంక్షేమం,పథకాలు అందరికీ వితరణపిల్లల భద్రత, డ్రగ్స్ నిర్మూలణ కార్యక్రమాలురైతు సంక్షేమం, వ్యవసాయ సహాయం, నీటి సరఫరావిద్య, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు యువత-క్రీడలు-శిక్షణ కేంద్రాలు మహిళలు-పర్యావరణం అను అంశాలు సమావేశం ముందస్తు అమలుకు మార్గదర్శకంగా నిలిచిందని, కల్లూరును నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మున్సిపల్ కమీషనర్ ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, వార్డుల కౌన్సిలర్లు , బిల్ కలెక్టర్ , మెప్మా రిసోర్స్ పర్సన్స్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్



కొత్తగూడెం బ్యూరో మార్చి 06 (విజన్ ఆంధ్ర) గురువారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య ఎన్నికల సూపరెంటెంట్ రంగ ప్రసాద్, డి ఎల్ ఎం టి సాయికృష్ణ, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, కాంగ్రెస్ పార్టీ, జయ శ్రీలక్ష్మి, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, సిపిఎం పార్టీ ఎల్ బాలరాజు, ఏ సత్యనారాయణ ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జెకె కాలనీలో రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీరు

## సమస్య పరిష్కరించాలని స్థానికుల వినతి



మల్కాజిగిరి, మార్చి 5, (విజన్ ఆంధ్ర): జెకె కాలనీలోరోడ్డుపై డ్రైనేజీ నీరు ఏరులా పారుతోంది. ఇది కాకతీయ నగర్, మౌలాలి డివిజన్ ల మధ్యలో ఉన్న జెకె కాలనీ లో గత 15 రోజులుగా నెలకున్న దుస్థితి. డ్రైనేజీ నీరు ఏరులా పారుతుం డటంతో పరిసరాలు మరింత అపరి శుభ్రంగా మారాయి. దోమలు మరింత విజృంభిస్తున్నాయని కాలనీ వాసులు తెలిపారు. ముక్కు పుటలదిరే దుర్వాసన కారణంగా ఇక్కడ రాక పోక లు సాగించే వారు, స్థానికు లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానికులు పలు మార్లు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులకు ఫోన్ చేసినా నేటికీ ఎలాంటి స్పందన లేదు. ఎటువంటి చర్యలు లేవని కాలనీ వాసులు వాపోయారు. వెంటనే సంబంధితఅధికారులు స్పందించి, సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 05, (విజన్ ఆంధ్ర) అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' పై మండల, జిల్లా స్థాయి అధికారులకు ఆయన ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగుపరచడం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల క్రోడీకరణ, అర్హుల ఎంపికలో పారదర్శకతతో నిర్వహించాలన్నారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలనీ, మండల, జిల్లా స్థాయి అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేసి, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అంతకుముందు జిల్లాలో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, జెడ్పి సీఈవో రవీందర్, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమం గ్రామ, జిల్లా స్థాయి శాఖలన్ని సమన్వయంతో షెడ్యూల్డ్ పకడ్బందీగా అమలు చేయాలి

### -- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 5 విజన్ ఆంధ్ర ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ జిల్లాస్థాయి శాఖలన్నీ సమన్వయంతో షెడ్యూల్డ్ ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త అధికారులను ఆదేశించారు. గురువారంప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక నిర్వహణపై ఈనెల 6 న మహబూబ్ నగర్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరుకానున్న జిల్లా ఇంచార్జి మంత్రి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల షెడ్యూల్ను అధికారులకు వివరించారు. మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులోని ఆదేశాల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలోవివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి అమలు చేసేందుకు "ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని , నిర్దేశించిన తేదీల ప్రకారం రోజూ వారీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికపై ఈ నెల 6 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశాన్ని మహబూబ్ నగర్ లో నిర్వహించనున్నట్లు తెలిపార ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రమాలలో గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి



వరకు ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ ప్రకారం ఆయా శాఖల అధికారులందరూ తమకు నిర్దేశించిన తేదీల్లో క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో, బాధ్యతగా కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నదని, ఇందులో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ఫైల్స్ క్లియరెన్స్, ఆరోగ్యం, విద్య సంక్షేమం, వ్యవసాయం, మహిళలు ,యువత, క్రీడలు, పర్యావరణం, డ్రగ్స్ నివారణ, రహదారి భద్రత తదితర అంశాలపై షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామసభలు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించి వారిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు . ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టే ప్రత్యేక పనులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అమలు చేసిన కార్యక్రమాలు చేపట్టనున్న కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య కార్యక్రమాలు, ప్రత్యేకించి హెచ్ పి వి వ్యాక్సినేషన్, సోలార్ విద్యుత్ ,జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచే కార్యక్రమాలు, పిల్లలకు గుణాత్మక విద్య అందించడం, డ్రగ్స్ నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, జాబ్ మేళా నిర్వహణ, పర్యావరణంలో భాగంగా నర్సరీల పంపకం, వివిధ పథకాల కింద ఇప్పటివరకు లబ్ధిదారులకు చేకూర్చిన లబ్ది వంటి వాటిని గ్రామ సభలలో వివరించడం, యువజన వారోత్సవంలో భాగంగా నిర్వహించే మండల స్థాయి కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు భాగస్వాములుతీ కావాలని, అలాగే అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమాల వంటివి నిర్వహించాలని చెప్పారు. ఈనెల 6 నుండి 15 వరకు అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో శానిటేషన్ కార్యక్రమాలతో పాటు, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమాలు చేపట్టాలని,పెండింగ్ ఫైల్స్ సెక్షన్ వారీగా ఆయా శాఖల్లో లిస్ట్ రూపొందించి క్లియర్ చేయాలని అన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ఆయా శాఖల వారిగా సాధించిన అభివృద్ధిపై ప్రజలందరికీ తెలియజేయాలని, అన్ని కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలని సూచించారుఆయా శాఖల అధికారులు తమకు సంబంధించిన షెడ్యూల్డ్ ప్రకారం ఆయా రోజుల్లో చేపట్టే కార్యాచరణ తో సిద్ధంగా ఉండాలని సూచించారుజిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా,మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా కార్యక్రమాలు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని షెడ్యూల్డ్ వారీగా రోజూ వారీ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా అంశాల వారిగా నిర్వహించాల్సిన పనులపై సంబంధిత శాఖల అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ ,ఆర్.డి.ఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ లు,జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పై మున్సిపల్ సమీక్ష

### విజయవంతం చేయాలని అధికారులకు చైర్ పర్సన్ అనూష ఆదేశాలు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 05,(విజన్ ఆంధ్ర) ... 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'ను విజయవంతం చేయాలని ఆదిలాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ బండారి అనూష పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమం విజయవంతంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. శుక్రవారం నుండి వార్డుల సందర్శన ప్రారంభమవుతుందని, సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 49 వార్డులకు సంబంధించిన పారిశుద్ధ్యం, వీధి దీపాలు , నీటి సమస్య , పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు.అదేవిధంగా కాలనీలో నెలకొన్న సమస్యలు సిసి రోడ్లు , డ్రైనేజీలు , కల్వర్టులకు సంబంధించిన పూర్తి నివేదికలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజు, వైస్ చైర్మన్ మహ్మద్ రోహిత్, ఆర్వో కళ్యాణ్, మేనేజర్ స్వామి, వార్డు ఆఫీసర్లు , మున్సిపల్ అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



నిర్మల్ జిల్లా, మార్చి 05,(విజన్ ఆంధ్ర); జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో అమలవుతున్న '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' క్షేత్రస్థాయి అమలును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామునే స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, విద్యార్థులతో కలిసి ఉదయపు అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని మెస్ నిర్వహణను పరిశీలించి, విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. రిజిస్టర్లు, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా, సమయపాలన పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందాలని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ రాజు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

## గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలి



నిర్మల్ జిల్లా, మార్చి 05,(విజన్ ఆంధ్ర);99 రోజుల ప్రణాళికలో భాగంగా మామడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజు మెరుగైన పారిశుధ్యం కొనసాగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక" కింద చేపట్టిన 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా, గురువారం ఉదయం మామడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో ఆసుపత్రులు, కార్యాలయాలు, వీధులు, అన్ని ప్రాంతాలలో పరిశుభ్రతను కొనసాగించాలని చెప్పారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని వివరించారు. ఆసుపత్రి ప్రాంగణం మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంటే, చికిత్సల కొరకు వచ్చే ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలా కొనసాగాలి

**వ్యాప్తంగా కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి**

**కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు 37 కెమెరాల ప్రారంభం**

**ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధి నందు 250 కెమెరాలతో నిఘా**

**ఒక కెమెరా వందమంది పోలీసులతో సమానం**

**నేరాలు, దొంగతనాలు జరగకుండా 24 గంటల పర్యవేక్షణ**

**37 కెమెరాలను అందించిన ఆదిలాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 05 , (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలో కొనసాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా అందజేసిన 37 (21 నూతన + 16 రిపేర్ చేసిన కెమెరాలను) కెమెరాలను జిల్లా ఎస్పీ అధికారులు డాక్టర్ల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా విధులను నిర్వర్తిస్తుందని, 24 గంటలు పర్యవేక్షణతో దొంగతనాలను నేరాలను, ఘోరాలను అరికట్టవచ్చని, ఒకవేళ జరిగిన వాటిని ఛేదించవచ్చని ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు తమ వార్డులలో కనీసం 10 కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా, అదే విధంగా గ్రామాలలో ఎన్నికైన నూతన సర్పంచులు తమ గ్రామాలలో కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేరాలను జరగకుండా అడ్డుకోవడానికి, ఒకవేళ జరిగిన నేరాలలో నిందితులను పట్టుకోవడంలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పట్టణంలో ప్రస్తుతం 250 కెమెరాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ముగ్గురు సిబ్బందితో 24 గంటలు పర్యవేక్షణతో కొనసాగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను బస్టాండ్ నందు, రైల్వే స్టేషన్ నందు, మహాలక్ష్మి వాడ, రిమ్స్ ప్రాంగణాల నందు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార సంస్థల సంఘాలు, ఇతర సంఘాలు సిసిటివి కెమెరాల ఏర్పాటుకు జిల్లా పోలీసులతో సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న మొత్తం సీసీటీవీ కెమెరాలను హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని, సీసీటీవీ కెమెరాలు ప్రజల రక్షణ, భద్రత, బాధ్యతలను చేసే పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ సతీష్,కార్యదర్శి డాక్టర్ కే. వెంకటరెడ్డి, డాక్టర్లు రంజిత్,దీపక్ పుష్కర్,విజయ సారథి ,వెంకటేష్ ,రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఎఎస్పీగా రుత్విక్ సాయి కొట్టే

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు పూల మొక్క అందజేసి బాధితులను స్వీకరించిననూతనఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఉట్నూర్ సబ్ డివిషనల్ పై వివరించిన జిల్లా ఎస్పీ.



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 05 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారిగా ఎఎస్పి లిరుత్విక్ సాయి కొట్టే లి ను నియమిస్తూ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేయడంతో, గురువారం ఉదయం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి ఉట్నూర్ నూతన ఎఎస్పీగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు ఉట్నూర్ సబ్ డివిజనల్ పై పూర్తిగా చర్చించారు. ప్రస్తుతం పరిస్థితులు, శాంతిభద్రతల రక్షణ, చర్యలు వాటిపై జిల్లా ఎస్పీ వివరించారు. 2023 బ్యాచ్కు చెందిన ఈ అధికారి గతంలో వేములవాడ ఎఎస్పీ గా బాధ్యతలను నిర్వహించి, ఉట్నూర్ కు బదిలీ అవ్వడం జరిగింది...

## నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను సన్మానించిన విజన్ ఆంధ్ర జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వీరన్న



గద్వాల మార్చి 5 ( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ లో నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు,విజన్ ఆంధ్ర జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తెలుగు వీరన్న ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులు జాన్, వరప్రసాద్, రాముడు, రవికుమార్, అమర్, తులసిరాం, సతీష్, వీరేశ్ లు జోగులాంబ గద్వాల జిల్లా సూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పట్టణ వాసులకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా , మార్చి 05 ,(విజన్ ఆంధ్ర ); పట్టణ వాసులకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నిర్మల్ పట్టణంలోని బుధవార్ పెట్ 38 వ వార్డులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పలు వీధుల గుండా తిరుగుతూ, రోజువారీగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి వసతి, తదితర సౌకర్యాలు ఎలా ఉన్నాయో స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడుతూ, వారికి రోజు తాగునీరు అందుతుందో లేదో, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగారు. ఇండ్లలో తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి, చెత్త వాహనాలకు అందివ్వాలని పేర్కొన్నారు. చెత్తను బయట పారివేయరాదని సూచించారు. ఎవరికైనా సమస్యలు కలిగితే వెంటనే అధికారుల, కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌళిక వసతులను కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు దృష్టికి వస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వేసవికాలం



ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా చెత్త వాహనాలను అన్ని వీధులలోకి తీసుకురావాలని వివరించారు. ప్రతిరోజు సమయానికి త్రాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తూ, అవసరమైన వాటికి మరమ్మతులు చేయాలని చెప్పారు. డ్రైనేజీలలో తీసిన పూడికల చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలని తెలిపారు. ఈ వార్డు పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ రాజు, వార్డు కౌన్సిలర్ నాందేడపు అన్నపూర్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలకు ట్రాఫిక్ పి.ఎస్ నంబర్ల కేటాయింపులు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 5 (విజన్ ఆంధ్ర)మహబూబ్నగర్ పట్టణ పరిధిలోని ఆటోలకు ట్రాఫిక్ పోలీసులు పిఎస్ నెంబర్లను గురు వారం కేటాయించారు.ఈ కార్యక్రమంజిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు నిర్వహించారు.మహబూబ్‌నగర్ ట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌ను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో తిరుగుతున్న ట్రాఫిక్ పి.ఎస్ నంబర్ లేని ఆటోలను గుర్తించి, అందులో 32 ఆటోలకు కొత్తగా ౹తీ౹ూ.వీదీచీ= నెంబర్లు కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు మహబూబ్‌నగర్ పట్టణంలో మొత్తం 6464 ఆటోలకు ట్రాఫిక్ పి.ఎస్ నెంబర్లు కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ పట్టణంలో తిరుగుతున్న ప్రతి ఆటోకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. లిఈ ట్రాఫిక్ నంబర్ ఆధారంగా ఇదివరకు కొన్ని కేసులను చేధించారు .ట్రాఫిక్ పి.ఎస్ నెంబర్ ఉన్నట్లయితే ప్రమాదాలు లేదా నేర సంఘటనలు జరిగినప్పుడు వాహన వివరాలను సులభంగా గుర్తించవచ్చని చెప్పారు.అలాగే ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, తమ వాహనాలకు ట్రాఫిక్ పి.ఎస్ నెంబర్ తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. "ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం" అని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి ఎంతో కీలకం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 5 (విజన్ ఆంధ్ర)విద్యార్థుల భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పదోతరగతి ఎంతో కీలకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని అన్ని విద్యాసంస్థల 10వ తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల నిపుణులతో జూమ్ మీటింగ్ ద్వారా ఆయా సబ్జెక్టుల్లోని ముఖ్యాంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిశీలించగా ఎక్కువగా గణితం, హిందీ, తెలుగు సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చాయన్నారు. అలాగే ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను ఆధారంగా చేసుకుని విద్యార్థులను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. ఈనెల 14 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుండడంతో ప్రధానంగా సి, డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల నుంచి అడిగే ముఖ్యమైన అంశాలను తెలియజేసేందుకు నిపుణులచే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు చాలా తక్కువ సమయం ఉండడంతో విద్యార్థులు గత ఐదు సంవత్సరాలుగా ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో అడిగిన ప్రశ్న పత్రాలను పరిశీలించి వాటిలో నుంచి ఎక్కువసార్లు అడిగిన ప్రశ్నలను సాధన చేస్తే సి, డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులు కూడా మంచి మార్కులతో పాస్ అవుతారన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా టాప్ 15 లో ఉండాలిజోగులాంబ గద్వాల జిల్లా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 2024 – 2025 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 26వ స్థానంలో, 2023–2024 విద్యా సంవత్సరంలో 31 వ స్థానంలో ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మన జిల్లా కనీసం టాప్ –15 లో ఉండేలా ఫలితాలు రావాలంటే ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షకు నాలుగైదు రోజులు ఖాళీ ఉండటంతో ఆ సమయంలోను వివిధ సబ్జెక్టుల్లోని ముఖ్యమైన ప్రశ్నలను గురించి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు కూడా తప్పనిసరిగా పరీక్షల మధ్యన వచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు తమ



విద్యాసంస్థల్లో ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు తెలియజేసే ముఖ్యమైన అంశాలను శ్రద్ధగా సాధన చేసి మంచి మార్కులు పొందాలని ఆకాంక్షించారు.ఒత్తిడి, భయాన్ని వీడేందుకు ధ్యానం సాధన చేయాలని అన్నారు.పరీక్షలనగానే కొంతమంది విద్యార్థులు ఒత్తిడికిలోనై ఇబ్బంది పడుతున్నారని, భయాన్ని వీడేందుకు కొంత సమయాన్ని ప్రశాంతంగా ధ్యానం చేసేందుకు కేటాయించాలన్నారు. ఫలితంగా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరిగి తాము చదివిన పాఠ్యాంశాలు బాగా గుర్తు ఉంటాయన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గత విద్యా సంవత్సరంలో రెండు శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదన్నారు. విద్యార్థులు పరీక్షలకు చిన్న చిన్న కారణాలతో గైర్హాజరు కావడం వలన ఆ ప్రభావం సంబంధిత విద్యాసంస్థల పాస్ శాతంపై పడుతుందన్నారు. ప్రతి విద్యాసంస్థలో వంద శాతం ఫలితాలు రావాలంటే ప్రతి విద్యార్థి అన్ని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులను సంబంధిత పాఠశాలలో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా కలిసి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటిస్తే మంచి మార్కులు సాధిస్తారని అన్నారు.విద్యార్థులు పరీక్షలు ముగిసే వరకు సెల్ ఫోన్స్ కు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకుంటూ, వేసవిని దృష్టిలో ఉంచుకొని తగినంత నీళ్లు తాగాలన్నారు. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నిద్ర పోవాలని, రాత్రివేళ నిద్రపోకుండా మేలుకొంటే పరీక్ష రాసే సమయంలో ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థులకు అనుకోకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అవసరమైన వైద్య సహాయం అందించబడుతుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్స్ తో పాటు మంచి పెన్నులు, ఇతర అవసరమైన విద్యాసామాగ్రిని సిద్ధంగా ఉంచుకొని పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్దేశిత సమయం కంటే ముందుగానే చేరుకొని పరీక్ష సమయం ముగిసేంతవరకు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని సూచించారు. సమయం మిగిలితే రాసిన జవాబులన్నింటిని సరిచూసుకోవాలని, ఆయా సమాధానాలకు అవసరమైన శీర్షికలు, ఉపశీర్షికలు పెట్టడం వలన మంచి మార్కులు సాధించవచ్చన్నారు. మంచి చేతి వ్రాత కూడా ఎక్కువ మార్కులు సాధించేందుకు ఉపకరిస్తుందన్నారు. జిల్లాలోని మండలాల వారీగా, కేజీబీవీలు, గురుకులాలు, జడ్పిహెచ్ఎస్, తదితర కేటగిరీల వారీగా పదవ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రకటించారు. తాను ఇదివరకు పనిచేసిన జనగామ జిల్లాలో గతేడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆయా కేటగిరీలలో టాపర్లుగా నిలిచిన సుమారు 300 మంది విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా ఇచ్చినట్లు పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లాలోని అన్ని విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేందుకు తాను స్వయంగా కలెక్టర్ రాసిన లేఖను అందించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఈ లేఖలోని ఏడు ముఖ్యాంశాలను చదివి ప్రేరణ పొందాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా రాయాలని ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. 500కు పైగా మార్కులు సాధించేందుకు కృషి చేయాలిని తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు ఎక్కువ శాతం 500 కు పైగా మార్కులు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వారి మార్కుల లక్ష్యాన్ని సబ్జెక్టుల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గద్వాల ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, రచయిత అనిమోని మహేందర్ రాసిన అమర శ్రీ వ్యాకరణం పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, డిపిఓ శ్రీకాంత్, సెక్టోరియల్ అధికారి మైఖేల్, ఆయా సబ్జెక్టుల నిపుణులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 5 (విజన్ ఆంధ్ర)విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం గట్టు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారి జీవిత లక్ష్యాలు ఏమిటి, భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఐఏఎస్,ఐపీఎస్, డాక్టర్,టీచర్, ఆర్టిస్ట్ వంటి తమ కలలను కలెక్టర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిదని తెలిపారు.ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదివి పరీక్షలల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ముఖ్యంగా 570కి పైగా మార్కులు సాధించే లక్ష్యంతో సిద్ధం కావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్నందున ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమని, తగినంత నీరు తాగుతూ పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. పరీక్షలకు వెళ్లే ముందు తప్పకుండా అల్పాహారం చేయాలని సూచించారు. రాబోయే పది రోజులు చాలా ముఖ్యమైనవని,ఈ సమయంలో చదువుతో పాటు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పాఠశాల డైనింగ్ హాల్‌ను పరిశీలించి భోజనానికి ఉపయోగించే పదార్థాలను తనిఖీ చేశారు.విద్యార్థులకు పరిశు




భ్రంగా,నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా కూరగాయలు తాజాగా ఉండేలాచూసుకోవాలన్నారు. బియ్యం నిల్వలను కూడా పరిశీలించిన కలెక్టర్,సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తహసీల్దార్‌తో సమన్వయం చేసుకొని వెంటనే పరిష్కరించుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.గాలి, నీరు,నేల కాలుష్యం, మానసిక ఆరోగ్యం అంశాలపై నిర్వహించిన ఎలోక్యూషన్ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీవో చెన్నయ్య,ప్రిన్సిపాల్ శోభారాణి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా

షేక్గద్వాల మార్చి 5 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో 202627 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలు,హకీంపేట్,కరీంనగర్,ఆదిలాబాద్, హనుమకొండలో నాలుగో తరగతి ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక ప్రక్రియను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు తమ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా 26-02-2026 నుండి 04-03-2026 వరకు్ స్ట్రంర్.వశ్రీఖఅస్తుఖఖి.ప్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో జరుగుతుందని వివరించారు. నాలుగో తరగతి ప్రవేశాలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన,8 నుండి 9 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు జనన ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,స్కూల్ ప్రోగ్రెస్ కార్డు/బోనాఫైడ్,పాస్పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మండల స్థాయి ఎంపికలు 13-03-2026 నుండి 17-03-2026 వరకు, మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు



మాత్రమే జిల్లా స్థాయి ఎంపికలకు అర్హులు అవుతారని తెలిపారు.జిల్లా స్థాయి ఎంపికలు 28-03-2026 నుండి 01-04- 2026 వరకు ఉంటాయని తెలిపారు.రాష్ట్ర స్థాయి ఎంపికలు 27-04-2026 నుండి 01-05-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంపికల సమయంలో ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్,800 మీటర్ల రన్,6ఐ10 మీటర్ల షటిల్ రన్,మెడిసిన్ బాల్ త్రో,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ వంటి క్రీడా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తైన అనంతరం 2026 మే 13 - 14 తేదీలలో కౌన్సెలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.కౌన్సెలింగ్‌లో ఎంపికైన విద్యార్థులు 12 జూన్ 2026 రోజు సంబంధిత క్రీడా పాఠశాలలకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసరావు,జిల్లా యువజన, క్రీడల అధికారి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో...మార్చి 10 న మెగా జాబ్ మేళా

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 05, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.... అదిలాబాద్ జిల్లా పోలీస్ ల ఆధ్వర్యంలో.... మార్చి 10 తేదీన నిర్వహించబోయే మెగా జాబ్ మేళా కు పలు ముఖ్య పట్టణాల నుండి వివిధ కంపెనీల నుండి... ప్రతినిధులు రాబోతున్నారని... నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని... జాబ్ మేళా లింక్ ను జిల్లాలోని ప్రతి స్టేషన్ పరిధిలో ఆ స్టేషన్ల ఎస్ఐల ద్వారా, పోలీస్ సిబ్బందిచే, పత్రికల ద్వారా,ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని... జాబ్ మేళా లింక్ ఓపెన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని, మార్చి 10 తేదీన మీ దగ్గర ఉన్న సర్టిఫికెట్స్ వెంట తీసుకుని రావాలని... ముఖ్యంగా ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులు ఇంత చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సంపాదించి



వారి వారి కుటుంబ పరిస్థితిని మార్చుకునేందుకు చక్కటి వేదిక అని ... ఆదివాసి సంఘాల నాయకులు, గ్రామాల పటేళ్లు ,పెద్దలు ఈ జాబ్ మేళా పై దృష్టి సారించి వారి వారి గ్రామాలలోని నిరుద్యోగ యువతీ యువకులను జాబ్ మేళాకు వచ్చేలా చేయాలని... జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు..

# కాంగ్రెస్ పార్టీ ఇంటి దొంగల ను పార్టీ నుండి బహిష్కరింవాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు

తొర్రూరు మార్చ్ 05( విజన్ ఆంధ్ర)తొర్రూర్ మండలం లో ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను ఓడించడమే ధ్యేయం గా పనిచేస్తున్న కాకిరాల హరిప్రసాద్ రామసహాయం. కిషోర్,రెడ్డి ల ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పి. సోమేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమంలో పి సోమేశ్వర రావు తో పాటు తోరూర్ మున్సిపల్ పరిధిలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు ఒకటో వార్డు తాళ్లపల్లి రమేష్ మూడో వార్డు తూర్పాటి రవి నాలుగో వార్డ్ జలగం శ్రీనివాస్ 9వ వార్డు పంజా కల్పన 15వ వార్డుబోమరబోయిన.వెంకన్న సర్పంచిగా పోటీచేసి ఓడిపోయిన చెవిటి సధాకర్ లు పాల్గొని తమపై నమ్మకంతో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి కౌన్సిలర్లుగా టికెట్ ఇచ్చి తమ గెలుపుకు ఎంతో సహకరించారని వారి సహకారం మరువలేని దని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మని నియోజకవర్గంలో చెప్పుకునే కాకిరాల హరిప్రసాద్ రామ సహాయం కిషోర్ రెడ్డి తమ ఓటమికి ఎన్నో కుయుక్తులు పని పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా పైకి మూడు రంగుల జెండా కప్పుకొని ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో తమ గెలుపుకు ఎంతో ప్రయత్నం చేస్తామని మంత్రి ని నమ్మించి వారు చేసే కుయుక్తులను మేము పసిగట్టలేక ఓడిపోయామని మా ఓటమికి వారే కారణమని అన్నారు. ప్రత్యర్థి పార్టీల



కుయుక్తులను ఎదురుకోగలమని కానీ ఇంటి దొంగలనుగుర్తించలేకపోయామని ఆవేదనతో అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో గెలుపొందాలంటే వారిద్దరిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఇప్పటికే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో డిసిసి, అధ్యక్షు రాలు భూక్యా ఉమా మురళి నాయక్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల కు తగిన సాక్షాలతో ఆధారాలు అందజేస్తామని వారిని పార్టీ నుంచి బహిష్కరించే వరకు పోరాడుతామని అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ్జాల అనిల్ కుమార్ మహమ్మద్ జలీల్ జాటోత్ సురేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ఇంటి దొంగలను పార్టీ నుండి బహిష్కరించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

# చిన్న, మధ్య తరహా పత్రికలకు రావాల్సిన బిల్లులు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని : అంజి రెడ్డి

హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాధ్ ) : రాష్ట్రం లోని చిన్న, మధ్య తరహా పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్స్ కి బిల్లులు తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. అంజి రెడ్డి కడారు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీ కోరారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ, గత 2 సంవత్సరాల నుండి రావాల్సిన బిల్లులు రాకపోవడం వల్ల చిన్న, మధ్య తరహా పత్రికలను నడపడం ఇబ్బందిగా మారుతోందని,



చిన్న, మధ్య తరహా పత్రికలపై ప్రభుత్వానికి చిన్న చూపు తగదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీ ప్రత్యేకంగా కోరుతూ, తక్షణమే నిధుల విడుదలకై ముఖ్య కార్యదర్శి ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు, ఈనెల లోనే నిధులు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ శాఖకు విడుదల చేసి పత్రికలను ఆదుకోవాలని అంజి రెడ్డి విన్నవించారు.

# గణితంపై గురి పెట్టండివంద శాతం పాస్ కావాల్సిందే!

## టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి మ్యాథ్స్‘ ఫోబియా పోగొట్టాలని కలెక్టర్ ఆదేశం

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : పదో తరగతి విద్యార్థులు గణిత విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఒక్కరు కూడా ఫెయిల్ అవ్వకుండా మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనీ, వడ్డించే ముందు సూపర్వైజర్ తప్పనిసరిగా ఆహారాన్ని రుచి చూసి తనిఖీ చేయాలనీ సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల వంటగదిని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. ఆహారంలో నాణ్యతను ఎప్పటికప్పుడు కాపాడాలని సిబ్బందిని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం కోసం వండే ఆహారాన్ని తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ పైనే చేయాలని కట్టల పోయి వాడకాన్ని ఆపేయాలని సూచించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై రాబోయే బోర్డు పరీక్షలపై పలు సూచనలు చేశారు. ఏ విషయాల్లో వెనుకబడి ఉన్నారో వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి చదవాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తే అవి జీవితాంతం ఉ



పయోగపడతాయని చెప్పారు. ఈసారి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకూడదని తెలిపారు.అలాగే వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ముఖ్యంగా గణితంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తదనంతరం కలెక్టర్ పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సందర్శించి విద్యార్థులు నేర్చుకుంటున్న ప్రాజెక్టుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రాజెక్టులను సులభంగా అర్థం చేసుకునేలా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు రూపొందించిన చిత్రాలను (పెయింటింగ్స్) పరిశీలించి వారిని అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# "ఎల్డైడ్ ఏఆర్ 243" మిర్చి రకంతో రైతులకు కాసుల వర్షం

## తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఏఆర్ 243 తోనే సాధ్యమంటున్న రైతులు

కొత్తగూడెం బ్యూరో మార్చి 06 (విజన్ ఆంధ్ర) ప్రస్తుత వ్యవసాయ రంగంలో మేలైన విత్తన ఎంపిక రైతు విజయాన్ని నిర్ణయిస్తోంది. ఈ క్రమంలోనే 'ఎల్డైడ్ ఏఆర్ 243' రకం మిర్చి విత్తనాలు సాగు చేసి రైతులు అద్భుతమైన దిగుబడులతో లాభాల బాటలో పయనిస్తున్నారు. నాణ్యమైన దిగుబడి, తెగుళ్లను తట్టుకునే శక్తి ఈ రకం ప్రత్యేకతగా నిలుస్తోంది. క్షేత్రస్థాయి పరిశీలనల ప్రకారం ఈ రకాన్ని సాగు చేస్తున్న రైతులు సగటున ఎకరానికి 20 నుండి 25 క్వింటాళ్ల వరకు దిగుబడిని సాధిస్తున్నారు. ఇతర సాధారణ రకాలతో పోలిస్తే ఇది అత్యుత్తమ ఫలితంగా చెప్పవచ్చు. క్వింటాకు సుమారు రూ. 19,000 ధర వస్తుండడంతో రైతు ఆశించిన స్థాయిలో భారీ ఆదాయాన్ని గడించగలుగుతున్నారు. ఈ రకం మొక్కలు వైరస్, వాతావరణ మార్పులను సమర్థవంతంగా తెగుళ్లను తట్టుకుంటాయి. కాయలు ఆకర్షణీయమైన రంగు, పొడవు, కారం కలిగి ఉండటంతో మార్కెట్‌లో వీటికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతోనే గరిష్ట లాభాలు పొందవచ్చని ఏఆర్ 243 రకం నిరూపించిందని వ్యవసాయ నిపుణులు, రైతులు అభిప్రాయపడుతున్నారు. అధిక దిగుబడి సాధించాలనుకునే మిర్చి రైతులకు 'ఎల్డైడ్ ఏఆర్ 243' ఒక గొప్ప వరమని సాగు చేస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా పాలనను పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## అర్హులకు అన్యాయం జరగొద్దు.. దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి క్షేత్రస్థాయి అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయడం జరిగిందని, గ్రామ, పట్టణాల్లో ప్రజలకు లబ్ధి చేకూర్చిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన




కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేవిధంగా చేయడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మార్చి 6 నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులను అందరినీ భాగస్వాములు చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ – అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళలు, పర్యావరణం వంటి ప్రభుత్వ రంగాలకు సంబంధించిన 10 థీమ్ లు ఉంటాయని, ప్రతి థీమ్ కొరకు నోడల్ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలని, పనిచేయక ముందు, పని చేశాక జరిగిన కార్యక్రమ ఫొటోలు, వీడియోలు తీసుకొని డాక్యుమెంటేషన్ చేయాల్సిందిగా ఆదేశించారు. రోజువారీ కార్యక్రమాలు నివేదిక రూపంలో అందజేయాల్సి ఉంటుందని సూచించారు. మార్చి 6 నుండి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ అనే థీమ్ ఉంటుందని, మార్చి 6న అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమ ప్రారంభోత్సవం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసి ర్యాలీ నిర్వహించడం, పారిశుధ్యం కొరకు శ్రమదానం కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా మార్చి 15 వరకు ఆయా కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైళ్లు యుద్ధప్రాతిపదికన క్లియర్ చేసి సంబంధిత లబ్ధిదారులకు సమాచారం వెళ్ళే విధంగా చూడాలని తెలియజేశారు. తమ తమ కార్యాలయాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా చేపట్టే ప్రతి పని ప్రజలకు స్పష్టంగా కనిపించాలని చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ఎవరైనా అలసత్వానికి తావు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్, జడ్పీ సి ఈ ఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గా కుష్బూ గుప్తాను కలిసిన క్రైమ్ రిపోర్టర్స్



మహబూబ్ నగర్ రూరల్ మార్చి 5 విజన్ ఆంధ్ర జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాను పోలీస్ రక్ష బృందం క్రైమ్ రిపోర్టర్స్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ సురక్ష బృందం క్రైమ్ రిపోటర్స్, అఫ్రోజ్ ఖాన్, రామకృష్ణ, మహమ్మద్ మొయిజుద్దీన్, సమీ అహ్మద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరికి బాధ్యత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 05,(విజన్ ఆంధ్ర)పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రాంతంలో గల 32వ డివిజన్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య లతో కలిసి మంచిర్యాల శుభ్రత – ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే 99 రోజులలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పారిశుధ్యం మాత్రమే కాకుండా ఆయా



కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న జనన, మరణ, భవన నిర్మాణ, ఇతర ధ్రువపత్రాలకు సంబంధించి ఫైళ్ళ క్లియరెన్స్ కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటింటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహాలు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలలో చెత్తను రోడ్డుపై, మురుగు కాలువలలో వేసినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే కార్యక్రమం విజయవంతం అవుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ శుభ్రత కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, మున్సిపల్, విద్యుత్, త్రాగునీరు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముందు రోజు డివిజన్లో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్ లు, హాస్పిటల్ లు, వ్యాపార సముదాయాలు, మద్యం దుకాణాల నిర్వాహకులు శుభ్రత విషయంలో నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## నిజామాబాద్ నగరంలో బైపాస్ రోడ్డులో నేడు తెల్లవారుజామున కారు అజాగ్రత్తగా నడిపి, పల్టీ కొట్టిన సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ మార్చ్05:( విజన్ ఆంధ్ర) కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాంతానికి చెందినటువంటి, చింతల శ్రీనివాస్ ఇటుకల బట్టి వ్యాపారస్తుల వద్ద పని చేస్తున్నారు. కార్మికులు నాందేడ్ కు ఫ్యామిలీ విషయం మాట్లాడడం కోసం వెళ్లి తిరిగి ప్రయాణం అవుతున్న సందర్భంలో గురువారం తెల్లవారుజామున నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో గల మారుతి ఈకో టి.ఎస్ 17 కె 0762 గల వాహనమును కారు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడం వలన, కెనాల్ పై నుంచి క్రిందపడి మూడు పల్టీలు కొట్టినది. ఇట్టి ప్రమాదంలో ఇద్దరు మరణించడం జరిగింది. నలుగురు తీవ్ర గాయాలు కాగా వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది . మిగతా ఇద్దరు మామూలు గాయాలతో బయటపడ్డారు. ఇట్టి సంఘటన స్థలాన్ని గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, పర్యవేక్షించి , పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించినటువంటి పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కారు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడం వలన ఈ ప్రమాదం జరిగిందని, ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని , ముఖ్యంగా బైపాస్ రోడ్డులో అతివేగముగా వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిచ్పల్లి ఎస్సై ఎండి ఆరిఫ్ , నిజామాబాద్ రూరల్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్ తదితరులు గలరు

## ఘనంగా స్వామి కళ్యాణం, అన్న వితరణ



ఖమ్మం మార్చ్ 5 (విజన్ ఆంధ్రా)శ్రీ కృష్ణ సాయి ఆశ్రమం అనుబంధంగా ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి మందిరం రంగనాయకుల గుట్ట మూడో తారీకు చంద్రగ్రహణం సందర్భంగా జరగవలసిన శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణం నిలుపుదల చేసి ఈరోజు వేణుగోపాలస్వామి వారి కళ్యాణం అన్న ప్రసాద వితరణ జరిగింది భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు ఈ కార్యక్రమంలో శ్రీ సుందర సత్సంగం పంపింగ్ వెల్ రోడ్డు ఉప శాఖ కార్యనిర్వాహ కులు గుండా మహేష్ మోదడుగు జ్యోతి పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో శ్రీ కృష్ణ సాయి ఆశ్రమం సౌజన్యంతో కమిటీ సభ్యుల పర్యవేక్షణలో విజయవంతంగా జరిగింది

## రక్త క్యాన్సర్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ పై అవగాహన

### బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వైద్యుడుడాక్టర్ కరుణ కుమార్

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 5 (విజన్ ఆంధ్ర) రక్త క్యాన్సర్ బ్లడ్ క్యాన్సర్ గురించి ప్రజల్లో ఇంకా అనేక అపోహలు ఉన్నాయని, సరైన సమయంలో పరీక్షలు చికిత్స తీసుకుంటే చాలా మంది రోగులు పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని ప్రముఖ హీమటాలజిస్ట్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వైద్యుడు డాక్టర్ కరుణ కుమార్ తెలిపారు. గురువారం హనంకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు రక్త క్యాన్సర్ లక్షణాలు చాలా సార్లు సాధారణ అనారోగ్య లక్షణాల్లా కనిపిస్తాయని చెప్పారు. రక్త క్యాన్సర్ సాధారణ లక్షణాలుతరచుగా జ్వరం రావడం,తీవ్ర అలసట లేదా బలహీనత,తరచుగా ఇన్ఫెక్షన్లు రావడ, బరువు తగ్గడంశరీరంలో గడ్డలు లింఫ్ నోడ్స్ పెరగడం,తరచుగా రక్తస్రావం లేదా నీలి మచ్చలు రావడంఈ లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా హీమటాలజిస్ట్‌ను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రారంభ దశలో గుర్తించడం ఎంతో ముఖ్యమురక్త క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ఫలితాలు చాలా మెరుగ్గా ఉంటాయని ఆయన తెలిపారు. కాబట్టి ఆరోగ్యంపై సందేహాలు ఉన్నప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. అవగాహన




పెరగాలిప్రజల్లో రక్త క్యాన్సర్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ గురించి సరైన అవగాహన పెరగడం చాలా అవసరమని, అపోహలను నమ్మకుండా నిపుణుల సలహా తీసుకోవాలని డాక్టర్ కరుణ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ కాల్వ నరేష్, అసిస్టెంట్ మేనేజర్లు రాజకుమార్, స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 05;విజన్ ఆంధ్ర ప్రతినిధిగురువారం :జిల్లా కలెక్టర్ ఇంచర్ల శివారు లోని ఎర్రి గట్టమ్మ వద్ద నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవన నిర్మాణ పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ, ఫ్లోరింగ్, పెయింటింగ్ తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, డి ఈ లింగ రెడ్డి, గుత్తేదారు కృష్ణ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కంచెట్టి గంగాధర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి పై ఆరా ధైర్యంగా ఉండాలని భరో

నిజామాబాద్ మార్చ్05:(విజన్ ఆంధ్ర)నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని డిచ్పల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ గత కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పలకరించి, సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక పార్టీ నాయకులు అమృత పూర్ గంగాధర్, శ్యాంసన్,ధర్మగౌడ్, వాసు,పోలసాని శ్రీను, రామచందర్ గౌడ్, నర్సయ్య, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట రైతులకు అత్యంత లాభదాయకం జిల్లా కలెక్టర్



సిద్దిపేటజిల్లా (ప్రతినిధి) విజన్ ఆంధ్ర మార్చ్ 5సిద్దిపేట జిల్లాలోనిఆయిల్ ఫామ్ సాగు అత్యంతలాభదాయకమని, సాగు చేయడానికి పెద్దఎత్తున రైతులు ముందుకు రావాలని, వ్యవసాయ క్షేత్రాలలో వేసిన పంటలే వెయ్యకుండా పంట మార్పిడి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం దుబ్బాక మండలంలోని దుంపలపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా రైతు చింత రాజు వ్యవసాయ క్షేత్రంలో 12 ఎకరాల విస్తీర్ణంలో జిల్లా కలెక్టర్ ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. జిల్లాలో ఇప్పటివరకు 14200 ఎకరాలు ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో రైతులందరూ వరి సాగు మీదనే ఎక్కువ దృష్టి పెడతారని దీనివల్ల నాలుగు నెలల్లో వచ్చే ఆదాయం అనుకున్న దాని కంటే చాలా తక్కువ, రైతులకు ఉండే వ్యవసాయ క్షేత్రంలో కొంత వరి వేసుకొని మిగతా భాగంలో పంట మార్పిడితో కూరగాయలు పండించడం, వివిధ రకాల తోటల పెంపకం, పండ్ల తోటలు, ఆయిల్ ఫాం సాగుచెయ్యాలనితెలిపారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ఎక్కువగా ప్రచారం చేస్తుందని రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు ఆయిల్ ఫామ్ మొక్కలను, డ్రిప్పు, మెయింటెనెన్స్ కాస్ట్, ఫామ్పౌండ్స్ ఇలా రకరకాలుగా 50వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందనీ రైతులు క్రమంగామూడుసంవత్సరాలు ఆయిల్ ఫామ్ సాగును చేస్తే నాలుగో సంవత్సరం నుండి ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ మూడు సంవత్సరాల్లో కూడా మొక్క వేళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర పంటలు వేసుకునే ఆస్కారం కూడా ఉంది. మూడు సంవత్సరాల తర్వాత కూడా అరటి, కోకో వంటి అంతర పంటలు ద్వారా కూడా అదనపు ఆదాయం పొందవచ్చు. ఆయిల్ ఫామ్ వల్ల నెలకు ప్రభుత్వ ఉద్యోగస్తులతోసమానమైన వేతనంరైతులుపొందవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు వారి పంట సాగు మరియు లాభాల విషయాలను పలువురు రైతులను తెలిపి ప్రోత్సహించాలని, జిల్లా రైతులు పంట మార్పిడి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ, తహసీల్దార్ సంజీవ్, ఇతర అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి

గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న పుణ్యక్షేత్రాలు, చరిత్రత్మక ప్రదేశాలు, ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. టూరిజం పాలసీలో భాగంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 27 స్పెషల్ టూరిజం ఏరియాలను ఇదివరకే ప్రకటించగా అందులో ఒకటైన జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు ఐ డెక్ (ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ కర్ణాటక లిమిటెడ్) ఆర్కిటెక్చర్స్ ప్రతిపాదనలపై గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల వద్ద ప్రసాద్ స్కీం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశారని, భక్తులకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు, ఆలయాల వద్ద పచ్చదనం పెంచేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద యాత్రికుల వసతి సౌకర్యార్థం అవసరమైన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలన్నారు. బీచుపల్లి ఆలయం వద్ద కృష్ణా నది మధ్యలో ఉన్న నిజాం కొండ ఐలాండ్ ను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. గద్వాల కోట బురుజుల అభివృద్ధితోపాటు కోట సందర్శనార్థం వచ్చే పర్యాటకులకు కావాల్సిన సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జూరాల ప్రాజెక్టు వద్ద ఇప్పటికే రూ.15 కోట్లతో థీమ్ పార్క్ ను నిర్మిస్తున్నందున, అవసరమైన ఇతర పర్యాటక నిర్మాణాలను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జూరాల ప్రాజెక్టుతో పాటు బీచుపల్లి కృష్ణా నదిలో బోటింగ్ ఏర్పాటుకు పరిశీలించాలని సూచించారు. గద్వాల చేనేత చీరల ప్రత్యేకత వివరిస్తూ ఎక్స్పీరియన్స్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను వివరిస్తూ జాతీయ రహదారి 44 మీదుగా పలుచోట్ల ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో పలు పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి పరిచి విస్తృత ప్రచారం కల్పిస్తే పర్యాటక శాఖకు మంచి ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. ఐ డెక్ సంస్థ పర్యాటక శాఖను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి కృష్ణయ్య, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాస్, టూరిజం డిప్యూటీ ఈఈ పర్సవేది, ఏఈ నరేష్, బీచుపల్లి ఆలయ ఈవో రామన్ గౌడ్, ఐ డెక్ సంస్థ ప్రతినిధులు గాబ్రియల్, సాత్విక, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘంఅధ్యక్షుడి ఏకగ్రీవంగా ఎన్నిక

నిజామాబాద్ మార్చ్05:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో గురువారం ఎల్లమ్మ గుట్ట, బొబ్బిలి వీధి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గా, ఎండల సంతోష్ ఏక గ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని. సంఘం ఐక్యత కోసం కృషి చేయాలని, అందరిని పేరు పేరున. అందరి సలహాలు తీసుకుని, అభివృద్ధి చేస్తానని తెలిపారు

# కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జాతీయ స్థాయి స్టూడెంట్ కల్చరల్ కార్నివాల్ ‘సంస్కృతి‘26“ వినోదం, ఉత్సాహంగా ప్రారంభోత్సవం




హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 5 (విజన్ ఆంధ్ర)విద్యార్థి లోకంలో ఒత్తిడిని నిర్మూలించి ఆనందాన్ని నింపడమే కల్చరల్ ఫెస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని రాజ్యసభ ఫార్మర్ ఎంపీ, కిట్స్‌డబ్ల్యూ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు వెల్లడించారు. మ్యూజిక్ డ్యాన్స్ & ఫైన్ ఆర్ట్స్ (యం డి యఫ్) క్లబ్ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు)వారు “సంస్కృతి ‘26“ అనే పేరుతో జాతీయ స్థాయి సాంస్కృతిక కార్నివాల్‌ను 2026 ఫిబ్రవరి 6-7 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తోందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ చలనచిత్ర పరిశ్రమ నుండి సంగీత దర్శకుడు మరియు గాయకుడు, తెలంగాణకు చెందిన శ్రీ ప్రశాంత్ ఆర్ విహారి పాల్గొంటారు. గౌరవ అతిథిగా ప్రఖ్యాత జానపద గాయకుడు మరియు గేయ రచయిత శ్రీ మిట్టపల్లి సురేందర్ పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ ఫార్మర్ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు అధ్యక్షత వహిస్తారు మరియు కిట్స్ వరంగల్ కోశాధికారి. పి.నారాయణరెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేయనున్నారు మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే & కిట్స్‌డబ్ల్యు అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, ఈ సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించడం యొక్క ప్రాథమిక లక్ష్యం విద్యార్థులకు వినోదం మరియు ఆనందాన్ని అందించడంతో పాటు, విద్యార్థి సమాజంలో నాయకత్వం మరియు నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడమేనని అన్నారు రెండు రోజుల సాంస్కృతిక ఉత్సవం “సంస్కృతి“లో వివిధ కార్యక్రమాలు ఉంటాయి. మొదటి రోజు పాశ్చాత్య దినోత్సవంగా జరుపుకుంటారు, తరువాత ప్రారంభోత్సవం తరువాత పోటీలు ఉంటాయి. రెండవ రోజు ప్రముఖ గాయకులు మరియు కళాకారులు పాల్గొనే సాంప్రదాయ బీట్స్ మరియు లైవ్ బ్యాండ్ ప్రదర్శనలు ఉంటాయి. యువ మనస్సులను తేలిక పరచడానికి వినోదం, ఉత్సాహం మరియు అభిరుచితో అనుసంధానం చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్యాట్రన్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, చైర్ పర్సన్ సంస్కృతి‘26 & డీన్ విద్యార్థి వ్యవహారాలు, చైర్మన్ సంస్కృతి‘26 & డీన్ విద్యార్థి వ్యవహారాలు, ప్రొఫెసర్ కె. శ్రీధర్, కన్వీనర్ సంస్కృతి‘26 మరియు యమ్ డి యఫ్ క్లబ్ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్‌లు, డాక్టర్ పి.ఎస్.ఎస్. మూర్తి & డాక్టర్ టి. శిరీష, వివిధ విభాగాల డీన్‌లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ & ఫి అర్ ఓ,డాక్టర్ డి. ప్రభాకరా చారి, యమ్ డి యఫ్ క్లబ్ ప్రెసిడెంట్, బి. టెక్ చివరి సంవత్సరం ఐటి విభాగం, విద్యార్థి, ఎన్. సంహిత, వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీలాస్య,, పబ్లిక్ రిలేషన్స్, సంస్కృతి 26 మంది విద్యార్థి ప్రతినిధులు, పీఎంసీ క్లబ్ అధ్యక్షుడు జి. సాయి సుమంత్, కె. సాయి ధనుష్ రెడ్డి, సాయిసాత్విక్ (పోస్టర్ డిజైనర్), వైష్ణవి డిస్కో క్లబ్ పాటు డిస్కో క్లబ్, అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు, సాక్ సభ్యులు, విద్యార్ది ప్రతినిధులు, అధ్యాపక సభ్యులు, సిబ్బంది మరియు 4000 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు హాజరు కానున్నారు.

## ధర్మారం హైస్కూల్లో భోజన ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధ 05 మార్చి సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలదుబ్బాక మండలం ధర్మారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నం, ఆలుగడ్డ టమాటా, టమాటా చారు లను పరిశీలించారు. రోజు కామన్ డైట్ మెనూ పాటిస్తూ రుచికరంగా ప్రతి వంట విద్యార్థులకు సరిపోయేవిధంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట ప్రక్రియను ఆహారం రుచికరంగా వండి విద్యార్థులకు పెట్టించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాల మొత్తం కలియ తిరుగుతూ 4 వ తరగతికి వెళ్ళివిద్యార్థులతఆప్యాయం గాపలకరించారు. విద్యార్థులతో పద్యాలను కథలను చదివించివిద్యార్థినిఅబి, నందించారు. పాఠశాల మీ సబ్జెక్ట్లుటుగ్రంథాలయంలో పలు పుస్తకాలలోని కథలు చదవాలని, కథలలోని సారాంశాన్ని మీ టిచర్ ను అడిగి తెలుసుకోవాలని సూచించారు. పద్యాలు గట్టిగా బిగ్గరగా పలు మార్లు చదివితేకంఠస్థంఅవుతుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనం బాగా తినాలని చదువుతో పాటు ఆటలు అందుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పిల్లలకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారం పెట్టాలని ఆకుకూరలు, మునగాకు, గుడ్లు పెట్టాలని టిచర్ ను ఆదేశించారు.

## గద్వాల :విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.



గురువారం గట్టు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారి జీవిత లక్ష్యాలు ఏమిటి, భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఐఏఎస్,ఐపీఎస్, డాక్టర్,టీచర్, ఆర్టిస్ట్ వంటి తమ కలలను కలెక్టర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిదని తెలిపారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదివి పరీక్షలల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ముఖ్యంగా 570కి పైగా మార్కులు సాధించే లక్ష్యంతో సిద్ధం కావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్నందున ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమని, తగినంత నీరు తాగుతూ పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. పరీక్షలకు వెళ్లే ముందు తప్పకుండా అల్పాహారం చేయాలని సూచించారు. రాబోయే పది రోజులు చాలా ముఖ్యమైనవని,ఈ సమయంలో చదువుతో పాటు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పాఠశాల డైనింగ్ హాల్‌ను పరిశీలించి భోజనానికి ఉపయోగించే పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్రంగా,నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా కూరగాయలు తాజాగా ఉండేలా చూసుకోవాలన్నారు. బియ్యం నిల్వలను కూడా పరిశీలించిన కలెక్టర్,సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తహసీల్దార్‌తో సమన్వయం చేసుకొని వెంటనే పరిష్కరించుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.

గాలి, నీరు,నేల కాలుష్యం మరియు మానసిక ఆరోగ్యం అంశాలపై నిర్వహించిన ఎలోక్యూషన్ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీవో చెన్నయ్య,ప్రిన్సిపాల్ శోభారాణి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 5 ( విజన్ ఆంధ్ర ): ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, పూజారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలతో కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలను, స్వామి వారి ప్రసాదాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) నిధులతో నిర్మాణం చేపట్టిన డార్మెటరీ హాలు పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు నిలిచిపోయి అసంపూర్తిగా ఉండటంపై వివరాలు తెలుసుకుని, పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై జూమ్ మీటింగ్

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 5 ( విజన్ ఆంధ్ర ) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్ లో పర్యటించి తెలంగాణ ప్రభుత్వ నిర్దేశించిన 99 రోజుల కార్యక్రమం “ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక“ గురించి వరంగల్ జిల్లాలోని వైద్యాధికారులకు జూమ్ మీటింగ్ ద్వారా వివరిస్తూ దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమం 6 మార్చ్ 2026 నుండి 12 జూన్ 2026 వరకు దశలవారీగా వైద్య ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల దగ్గరికి తీసుకెళ్లి వారి అవసరాల అనుగుణంగా పరీక్షలు చికిత్సలు చేసి ఆరోగ్యవంతమైన తెలంగాణ పౌరులుగా తయారు చేయాలని నిర్దేశించడం జరిగినది. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్లో ప్రారంభిస్తామని తెలిపినారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ మహాత్మ జ్యోతిరావు పూలే ట్రైబల్ బీసీ వెల్ఫేర్ హాస్టల్ బుధరావుపేటలో పర్యటించి ప్రత్యేకమైన వైద్యాధికారుల ద్వారా విద్యార్థుల యొక్క ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపినారు. కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం కిశోర రక్ష కార్యక్రమం ద్వారా విద్యార్థిని విద్యార్థులను నిర్దేశించిన సమయానుకూలంగా స్క్రీనింగ్ పరీక్షలు చికిత్సలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అరుణ్ జోషి, సి హెచ్ ఓ రాజయ్య, సీసీ నాగరాజు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.




EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.